RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక

The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 31 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | బుధవారం 6-5-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి TELANGANA VANI TELUGU DAILY తెలుగు దినపత్రిక R N I No. APTEL/2012/53127 The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292



## ఏఐని సరిగ్గా వినియోగిస్తే

# అందరికి మేలు

**- భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం - ఏఐని ఏకీకృతం చేయడంపై సాయం కోరిన సీఎం**

**- వైద్య విద్య సిలబస్ లో ఏఐ వినియోగం - పలు సూచనలు చేసిన రఘురాం రాజన్**

**హైదరాబాద్** పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు సిలబస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కమిటీ వేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కమిటీకి అవసరమైన సూచనలు ఇవ్వాలని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ను సీఎం కోరారు. ఏఐని సరైన విధానంలో వినియోగిస్తే అందరికి మేలు జరుగుతుందని రఘురాం రాజన్ పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలపై జరిగిన సమావేశంలో ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు సూచనలు చేశారు.యువత నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటే అనేక రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని రఘురాం రాజన్ అన్నారు. మానవ వనరుల అభివృద్ధి కోసం పోషకాహార లోపం సమస్య తగ్గించుకోవాలని సూచించారు. కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు ప్రభుత్వాల సులభతర వ్యాపార విధానాలపై ఆధారపడి ఉంటాయని రఘురాం రాజన్ అన్నారు. స్టార్టప్‌లను ప్రోత్సహిస్తే మరింత ఉపయోగం ఉంటుందన్నారు.తమిళనాడు తరహా పారిశ్రామిక విధానం ఉంటే మరిన్ని పెట్టుబడులను ఆకర్షించవచ్చునని రఘురాం రాజన్ తెలంగాణ ప్రభుత్వానికి సూచించారు. డేటా సెంటర్లకు విద్యుత్, నీటి వినియోగం ఎక్కువగా ఉంటుందని ఆర్బీఐ మాజీ గవర్నర్ అభిప్రాయపడ్డారు. మూడు నాలుగు నెలల్లో హైదరాబాద్ పర్యటనకు రానున్నట్లు రాజన్ తెలిపారు. మిడిల్ లెవల్ ఉద్యోగాల కల్పన కోసం స్కిల్స్ యూనివర్సిటీ, ఏటీసీలను అభివృద్ధి చేస్తున్నట్లు రఘురాం రాజన్‌కు సీఎం వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన అన్ని సదపాయాలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో సులభతర వ్యాపారానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో సీఎస్ రామక్రిష్ణారావు, ఉన్నతాధికారులు శేషాద్రి, అజిత్ రెడ్డి, జయేష్ రంజన్, వాణీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల, ఉన్నత, సాంకేతిక, వైద్య విద్య పాఠ్యాంశాలలో ఏఐని ఏకీకృతం చేయడంపై సిఫార్సులు అందించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయడంలో సహాయపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజన్‌ను కోరారు. మధ్యస్థాయి ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, అధునాతన శిక్షణా కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఏఐని సక్రమంగా వినియోగించడం వల్ల సమాజంలోని అన్ని వర్గాలకూ ప్రయోజనం చేకూరుతుందని రాజన్ పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధికి అవసరమైన భూమి

2లో..

## ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

**- బెంగాల్‌లో బీజేపీ గెలుపుపై స్పందించిన కేజ్రీవాల్**



**న్యూఢిల్లీ** పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడంపై ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. ఢిల్లీ తర్వాత, బెంగాల్‌లో కమలం పార్టీ విజయంపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీకి ప్రజాదరణ తగ్గుతున్న సమయంలో బీజేపీ బెంగాల్‌లోకి ఎలా ప్రవేశించిందో చెప్పాలని నిలదీశారు. మోదీ వేవ్ బాగా ఉన్న సమయంలోనూ ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలో బీజేపీ గెలవలేకపోయిందని అన్నారు. 2015లో ఢిల్లీలో, 2016లో బెంగాల్‌లో బీజేపీకి మూడు సీట్ల చొప్పున మాత్రమే వచ్చాయని గుర్తు చేశారు. కానీ మోదీ ప్రజాదరణ అట్టడుగు స్థాయికి పడిపోయిన ప్రస్తుత సమయంలో అవే ఢిల్లీ, బెంగాల్ రాష్ట్రాలలో ఎలా గెలిచిందో చెప్పాలని అన్నారు. బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. మన దేశం ప్రస్తుతం అతిపెద్ద సంక్షోభంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2025 ఢిల్లీ ఎన్నికల్లో తన ఓటమిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీజేపీ ప్రత్యర్థి పార్టీలను బలహీనపరిచేందుకు 'ఓట్ల తొలగింపు' అనే వ్యూహాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. 2025లో ఢిల్లీలో, ఇప్పుడు బెంగాల్‌లో జరిగింది ఇదే అని తెలిపారు. తాను జైలుకు వెళ్లకముందు తన నియోజకవర్గంలో 1.48 లక్షల ఓట్లు ఉండేవని, తాను తిరిగి వచ్చేసరికి అవి 1.06 లక్షలకు పడిపోయాయని తెలిపారు. కేవలం ఆరు నెలల్లో 42 వేల ఓట్లను తొలగించారని మండిపడ్డారు. అంతకుముందు

2లో..

## మెట్రో ఫేజ్-2 విస్తరణపై

# కేంద్రంతో చర్చలు

**- నేడు ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణ ఊహాగానాలు మొదలయ్యాయి. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్తున్నారనే ప్రచారంతో కాంగ్రెస్ సీనియర్ నేతలంతా హై అలర్ట్ అయ్యారు. నౌ అర్ నెవర్ అన్నట్టు కీలక పదవులు సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ముఖ్యమంత్రి పర్యటన మాత్రం మంత్రివర్గ విస్తరణతోపాటు కేంద్రం వద్ద చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించనున్నారు. పనిలో పనిగా పార్టీలో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టబోతున్నారని టాక్ నడుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఢిల్లీకి బయల్దేరి వెళ్లనున్నారు. ఈ పర్యటనలో ప్రధాన అజెండా హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు సంబంధించిన అనుమతులు, నిధుల సమీకరణ. నగర రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రూపొందించిన ఈ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ సాధించడం రేవంత్ రెడ్డి లక్ష్యం. ఇందు కోసం ఆయన పలువురు కేంద్రమంత్రులతో సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అవసరమైన సహకారం కోరనున్నారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న నిధులు, కొత్త ప్రాజెక్టుల మంజూరుపై ఈ భేటీలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ ఢిల్లీ పర్యటనకు మరో ముఖ్యమైన రాజకీయ కారణం కూడా ఉంది. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు దిశగా సాగుతోంది. ఈ విజయంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేరళలో ప్రచారం నిర్వహించిన రేవంత్ , అక్కడ పార్టీ విజయానికి తనదైన శైలిలో సహకరించారని అంటున్నారు. ప్రస్తుతం కేంద్ర ముఖ్యమంత్రి రేసులో ఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రేవంత్ రెడ్డికి వేణుగోపాల్‌కు మధ్య ఉన్న సన్నిహిత సంబంధాల దృష్ట్యా, ఈ విజయం రేవంత్ రెడ్డికి అధిష్ఠానం వద్ద మరింత పట్టును తెచ్చిపెట్టింది. రాష్ట్ర మంత్రివర్గంలో ప్రస్తుతం రెండు ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీలను భర్తీ చేయడంతోపాటు కొందరు మంత్రుల శాఖలను మార్చడం లేదా పని తీరు సరిగా లేని వారిని తొలగించే అవకాశం ఉందనే చర్చ గట్టిగానే సాగుతోంది. మే నెలలోనే ఈ మార్పులు ఉండవచ్చని సమాచారం. మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి లాంటి వారు తమకు గతంలో అధిష్టానం హామీ ఇచ్చిందని, ఈసారి మంత్రిపదవి ఖాయమంటున్నారు. ఎమ్మెల్సీ విజయశాంతి పేరు కూడా హైకమాండ్ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఎస్టీ కోటాలో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ లేదా దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. ఆది శ్రీనివాస్, మల్రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి ప్రేమ్ సాగర్ రావు లాంటి నేతలు కూడా మంత్రి పదవి కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి అయిన తర్వాత ప్రక్షాళన ఉంటుందని మరో వాదన కూడా ఉంది. అయితే ఖాళీగా ఉన్న రెండు స్థానాలను వెంటనే భర్తీ చేయాలని సీఎం పట్టుబడుతున్నారు. కేవలం కేబినెట్ మాత్రమే కాకుండా,

2లో..

## సుప్రీంకోర్టులో పెరగనున్న జడ్జీల సంఖ్య

**- కేంద్ర కేబినెట్ ఆమోదం**



**న్యూఢిల్లీ** సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేసుల భారాన్ని తగ్గించి, సత్వర న్యాయం అందించే లక్ష్యంతో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) మినహా మిగతా జడ్జీల సంఖ్యను 33 నుంచి 37కు పెంచనుంది. ఈ మేరకు "సుప్రీంకోర్టు (న్యాయమూర్తుల సంఖ్య) సవరణ బిల్లు, 2026"కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఆమోదం తెలిపింది. న్యాయమూర్తుల సంఖ్య పెంపు ద్వారా సుప్రీంకోర్టు పనితీరు మెరుగుపడుతుందని, పెండింగ్ కేసుల విచారణ వేగవంతమవుతుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. దీనివల్ల కక్షిదారులకు సకాలంలో న్యాయం

2లో..

## రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైతు హంతక ప్రభుత్వమే

**- మాజీమంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు**



**హైదరాబాద్** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా అమ్మకాలపై బ్యాన్ విధించడం దిక్కుమాలిన చర్య అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు.చరిత్రలో ఎన్నడూ ఇలాంటి నిషేధం విధించిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యూరియా అమ్మకాలపై నిషేధం మొదలైందన్నారు.యూరియా అమ్మకాలు నిలిపి వేస్తూ మౌఖిక ఆదేశాలు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూరియా అమ్మకాలపై అనధికార బ్యాన్ ఎందుకు పెట్టారో ప్రభుత్వం చెప్పాలని నిలదీశారు. స్టాక్ ఉన్నా.. డీలర్లు, అగ్రో సెంటర్లు, సొసైటీల్లో రైతులకు యూరియా ఎందుకు ఇవ్వడం లేదు, యూరియా కోసం రైతులు తిరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని మాజీమంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. యూరియా అమ్మకాలు నిలిపివేయడంతో చెరకు, పండ్ల తోటలు, కూరగాయలు పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఈ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మాజీమంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు. రైతులకు ఎరువులను

2లో..

## దేవాదాయ శాఖ మంత్రి కాదు,

# దైవద్రోహ శాఖ మంత్రి

**- మంత్రి కొండా సురేఖపై బీజేపీ తీవ్ర విమర్శలు**

**- దైవద్రోహ శాఖ మంత్రి అంటూ వ్యాఖ్యలు**

**- శ్రీరాముడిని అవమానించేలా మాట్లాడారని ఆరోపణలు**



**హైదరాబాద్** బీజేపీ నేతలను విమర్శించే క్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జై శ్రీరాం అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అగ్గి రాజేస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన, దాని కోసం బీజేపీ నేతలు చేస్తున్న ఏర్పాట్లపై తాజాగా స్పందించిన మంత్రి కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నేతలు మీటింగ్ పెట్టి, జై శ్రీరాం అంటారని అలా చేస్తే డబ్బులు వస్తాయా, పథకాలు వస్తాయా అంటూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దుమారానికి కారణం అయ్యాయి. దీనిపై కాషాయ పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో మంత్రి కొండా సురేఖపై విరుచుకుపడుతున్నారు. మంగళవారం రోజున హనుమకొండ జిల్లాలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి మెగా రైతు మేళాకు హాజరైన కొండా సురేఖ.. అక్కడ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కొండా సురేఖ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసిన తెలంగాణ బీజేపీ తీవ్రంగా మండిపడింది. 'దేవాదాయ శాఖ మంత్రి కాదు.. దైవద్రోహ శాఖ మంత్రి. శ్రీరాముడిపై మంత్రి కొండా సురేఖ అహంకారపూరిత వ్యాఖ్యలు' అంటూ విరుచుకుపడింది.జై శ్రీరామ్ నినాదాన్ని పైసలతో పోల్చుతూ కోట్లాది మంది హిందువుల మనోభావాలపై మంత్రి కొండా సురేఖపై విషం చిమ్మారని టీబీజేపీ ఫైర్ అయింది. హిందూ దేవుళ్లంటే కాంగ్రెస్ పార్టీకి ఉన్న చులకన భావానికి ఈ అహంకారపూరిత మాటలే సజీవ నిదర్శనమని పేర్కొంది. పవిత్రమైన దేవాదాయ శాఖకు మంత్రిగా ఉండి దైవాన్నే అవమానించడం దారుణమని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ దేవుళ్లను కించపరచడమే కాంగ్రెస్ నాయకుల అసలు నైజమని ఆరోపించింది. శ్రీరాముడిని అపహాస్యం చేసిన కొండా సురేఖకు దేవాదాయ శాఖ మంత్రిగా కొనసాగే నైతిక అర్హత ఏమాత్రం లేదని తేల్చి చెప్పింది. శ్రీరాముడిని కించపరిచిన కొండా సురేఖ తక్షణమే హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు.ఇక మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. హిందుత్వాన్ని విమర్శించడం ఇకపై అంత తేలికైన విషయం కాదని హిందువులు ప్రతిస్పందిస్తున్నారని పేర్కొన్నారు. ఆ ప్రతిఘటన ఇటీవలి ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. ధర్మం తన మార్గాన్ని తాను వెతుక్కుంటుందని కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల బంగారం చోరీ ఘటనలో పినరయి విజయన్, సనాతన ధర్మ నిర్మూలన వివాదంలో ఎంకే స్టాలిన్.. గంద ధర్మం, మృత్యు కుంభ్ వ్యాఖ్యలపై మమతా బెనర్జీ, తిరుమల వివాదంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, హిందూ బంధు అంటూ ఎగతాళి చేసిన విషయంలో కేసీఆర్ ఓటమి పాలైనట్లు బండి సంజయ్ గుర్తు చేశారు. ప్రతిసారీ విశ్వాసం అనేది రాజకీయ విమర్శలకు గురైనప్పుడు ఓటర్లు తమదైన రీతిలో సమాధానం ఇస్తున్నట్లు కనిపిస్తోందని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ మంత్రి జై శ్రీరామ్

2లో..

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
బుధవారం, మే 6, 2026

# ప్రతిభకు పట్టుదల తోడైతే

## ఉజ్వల భవిష్యత్: ఎసిపి సారంగపాణి



తల్లాడ (తెలంగాణ వాణి) ప్రతిభకు పట్టుదల తోడైతే భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదుగుతారని వైరా ఎసిపి ఎస్.సారంగపాణి అన్నారు. మంగళవారం తల్లాడలోని బాలభారతి విద్యాలయంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్ఎస్సీ, ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా, మండలస్థాయి టాపర్ల అభినందన సభ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన జరిగింది. సభలో ఎసిపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన తల్లాడ మండలానికి చెందిన విద్యార్థులు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ లో జిల్లా స్థాయిలో గుర్తింపు పొందేలా అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. ఇదే పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదివి భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సాహించేందుకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్ఎస్సి సిబిఎస్ఇ లో జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన రెడ్డెం విజయభాను, ప్రభుత్వ పాఠశాలల్లో మండల స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన బిల్లుపాడు హైస్కూల్ విద్యార్థిని పులబాల శ్రీలక్ష్మి , ప్రైవేటు విద్యా సంస్థల్లో మండల స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన బాల భారతి విద్యాలయం విద్యార్థిని దుగ్గిదేవర ఉజ్వల, ఇంటర్మీడియట్ (ఎంపిసి)లో మండల స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన కెఎస్ఎం కళాశాల విద్యార్థినులు తాళ్లూరి ప్రణవి, బైపిసిలో మండల స్థాయి ప్రథమ ర్యాంకు సాధించిన తాళ్లూరి నీలిమ, ఇంటర్ ప్రథమ సంవత్సరం (ఎంపిసి)లో ప్రథమ ర్యాంకులు సాధించిన షేక్ అస్పియా కౌసర్,ఎం.డి.రుక్సానా బేగం లను ఎసిపి శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.కార్యక్రమంలో టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ, వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎస్. ప్రేమ్ చంద్, బాల భారతి విద్యాలయం కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, మహ్మద్ ముస్తఫా, కార్యదర్శి మోదుగు జయరాజ్,మునుకూరి అప్పిరెడ్డి ,గొల్లమందల నాగబాబు, షేక్ రోబో, రుద్రాక్ష నరసింహాచారి,పున్నం శ్రీనివాసరావు,గురిజాల నారాయణరావు,దుపాటి నరేష్ రాజు, మేడి యాకుబ్, షేక్ సైదా, అద్దంకి ప్రసాద్, తేళ్ళూరి చిన్న ఏసు, గుంటుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్గా బాధ్యతలు...

## రెడ్డెం వీర మోహన్ రెడ్డి నూతన సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ...



తల్లాడ (తెలంగాణ వాణి) హైకోర్టు ఆదేశాలతో తల్లాడ సొసైటీ చైర్మన్గా రెడ్డెం వీర మోహన్ రెడ్డి మంగళవారం తిరిగి బాధితులు స్వీకరించారు.రాజకీయ కారణాలతో పాలకవర్గాలను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 597 ను న్యాయస్థానం కొట్టివేయడంతో పాత పాల వర్గాల పునరుద్ధనకు మార్గం సుఖమైంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం గెలిచిందని ఒక రైతు కుటుంబానికి చెందిన రైతుబిడ్డగా గతంలో రైతుల సంక్షేమ కోసం ఎలాగైతే పనిచేసానో ఇప్పుడు కూడా మనస్ఫూర్తిగా పనిచేస్తానని వారు తెలిపారు.ప్రమాణ స్వీకారానికి ముందు బిఆర్ఎస్ నాయకులు మరియు రైతులతో నారాయణపురం గ్రామంలోని వారి ఇంటి వద్ద నుంచి బారి బైక్ ర్యాలీగా సొసైటీ కార్యాలయానికి తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులే ప్రజలకు ఆదర్శం

## - భద్రతలో రాజీకి తావులేదు : - జిల్లా ఎస్పీ డి.జానకి,



**మహబూబ్నగర్** రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీసు సిబ్బందికి హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం ఏనుగొండలోని ఓం కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి, ముఖ్య అతిథిగా హాజరై సిబ్బందికి హెల్మెట్లను అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తమ భద్రతపై అత్యంత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని, అలాగే కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రతి పోలీసు విధుల్లో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా, వ్యక్తిగత ప్రయాణాల్లో కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగాన్ని కచ్చితంగా పాటించాలి. పోలీసుల ప్రవర్తనే ప్రజలకు మార్గదర్శకం అవుతుంది; అందువల్ల నియమ నిబంధనలను ముందుగా మనమే కచ్చితంగా అమలు చేయాలి. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు సిబ్బంది చురుకుగా పనిచేయాలని అన్నారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ పడకూడదు. విధుల్లో అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించడం సాధ్యమవుతుంది. "పోలీసులే ప్రజలకు రోల్ మోడల్గా నిలిస్తే, సమాజం మొత్తం నిబంధనలు పాటించే దిశగా ముందుకు సాగుతుంది" అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆఅఖీః డీఎస్పీ రమణారెడ్డి, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజుద్దీన్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, భూత్పూర్ సీఐ రామకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మోతిరామ్ మరియు రూరల్ సర్కిల్కు చెందిన సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# "రిచ్ కిడ్స్ ట్రాప్" కేసు దర్యాప్తు ముమ్మరం

హైదరాబాద్లోని జూబ్లీహిల్స్లో సంచలనం సృష్టించిన "రిచ్ కిడ్స్ ట్రాప్" కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ముఠా నాయకుడు అర్జున్ తల్లిని, మేనమామను కూడా పోలీసులు అరెస్టు చేయడం విశేషం. ఇప్పటికే అర్జున్ సోదరుడు రాజీవ్ ను బెంగళూరులో అదుపులోకి తీసుకోగా, అర్జున్తో పాటు గ్యాంగ్లోని మరో నలుగురు సభ్యులను కూడా పోలీసులు పట్టుకున్నారు. నిందితులందరినీ విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల కథనం ప్రకారం.. అర్జున్, రాజీవ్ అన్నదమ్ములు ఇన్స్టాగ్రామ్లో ఖరీదైన కార్లు, విలాసవంతమైన జీవనశైలితో రీల్స్ చేస్తూ తాము కూడా "రిచ్ కిడ్స్" అన్నట్లుగా కలరింగ్ ఇచ్చేవారు. సోషల్ మీడియా ద్వారా ప్రముఖ కుటుంబాలకు చెందిన యువతులను టార్గెట్ చేసి, వారితో పరిచయాలు పెంచుకునేవారు. అనంతరం వారిని తమ లగ్జరీ కార్లలో షికార్లకు తీసుకెళ్లి, నమ్మించి లైంగిక దాడులకు పాల్పడేవారు. అంతటితో ఆగకుండా, బాధితులకు తెలియకుండా వీడియోలు చిత్రీకరించి, వాటిని అడ్డం పెట్టుకుని బ్లాక్మెయిలింగ్కు దిగేవారు. వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరిస్తూ బాధితుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసేవారు. ఈ దారుణాల్లో అర్జున్ తల్లి, మేనమామ కూడా సహకరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ ముఠాలో మొత్తం పది మందికి పైగా సభ్యులు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీసులు నిందితులను రిమాండ్కు తరలించి, లోతైన విచారణ జరుపుతున్నారు.

# గిరిజనులకు డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ



**ఆత్మకూరు :** ఆత్మకూరు మండలము పెద్ద చెరువులో నివసిస్తున్న గిరిజనులకు శాసనసభ్యులు బుడ్డ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా 42 మంది గిరిజనులకు డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమము ఆత్మకూరు మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో గిరిజనులకు లైసెన్స్ అప్లై చేసి లైసెన్స్ మంజూరు చేయడము జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అడవిలో జీవనం సాగిస్తున్న గిరిజనులకు డ్రైవింగ్ లైసెన్స్ సౌకర్యం కల్పించాలని ఉద్దేశంతో ఆర్టీవో చేసిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

గిరిజనులకు డ్రైవింగ్ లైసెన్స్ లేక వాహన ప్రమాద బీమాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లైసెన్సులు ఉంటే గిరిజనులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని జీవనోపాధి మెరుగుపడుతుందని ఆశాభావము వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి మైనార్టీ నాయకురాలు షబానా, మరియు మండల టిడిపి నాయకులు పట్టణ నాయకులు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్ ఫలితాలు విడుదల

**విజయవాడ** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిసెట్ -2026 ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం (మే 5న) ఉదయం విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా ఈ ఫలితాలను ప్రకటించారు. ఈ ఏడాది పాలిసెట్ పరీక్ష కోసం మొత్తం 1,77,581 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, అందులో 1,63,008 మంది పరీక్షకు హాజరయ్యారు.

వీరిలో 1,48,950 మంది ఉత్తీర్ణత సాధించి పాలిసెట్ కాలేజీలలో ప్రవేశాలకు అర్హత పొందారు. ఏపీ పాలిసెట్ రిజల్ట్స్ కోసం క్లిక్ చేయండి ఈ ఫలితాల్లో బాలుర కంటే బాలికలే మెరుగైన ప్రదర్శన కనబరిచారు. పాలిసెట్ పరీక్ష రాసిన బాలికల్లో 93.57 శాతం మంది అర్హత సాధించగా, బాలురలో 89.88 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే, అల్లూరి సీతారామరాజు జిల్లా 99.11 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో పోలవరం 95.46 శాతంతో, పార్వతీపురం మన్యం జిల్లా 93.45 శాతంతో నిలిచాయి.

# 72 శాతం మంది ఎన్డీఏ పాలనలోనే

ఇండియన్ పాలిటిక్స్ లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి మరోసారి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాల్లో ఘన విజయాలు సాధించడంతో దేశవ్యాప్తంగా ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంఖ్య 21కి చేరింది. ఇది బీజేపీకి ఒక చారిత్రక మైలురాయి. 2018లో సాధించిన రికార్డును మళ్లీ అందుకోవడమే కాకుండా, 1970ల చివరలో ఇందిరా గాంధీ హయాంలో కాంగ్రెస్ నెలకొల్పిన రికార్డును కూడా సమం చేసింది. 2014లో నరేంద్ర మోదీ ప్రధాని అయినప్పుడు బీజేపీ కేవలం 7 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. పక్కా వ్యూహాలు, సంస్థాగత పటిష్ఠత, బలమైన పొత్తులతో 2018 మార్చి నాటికి ఈ సంఖ్యను 21కి పెంచుకుంది. అయితే, ఆ ఆధిపత్యం ఎక్కువ కాలం నిలవలేదు. 2018 డిసెంబర్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్గఢ్లలో ఓటమితో ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సంఖ్య వేగంగా తగ్గింది. ఒకానొక దశలో 13 రాష్ట్రాలకు పడిపోయింది. 2024 లోక్సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా మెజారిటీ కోల్పోవడం కమలదళానికి పెద్ద ఎదురుదెబ్బగా భావించారు. హోంమంత్రి అమిత్ షా, పార్టీ మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా తెరవెనుక వ్యూహరచనతో పార్టీ యంత్రాంగాన్ని తిరిగి గాడిలో పెట్టారు.2024 తర్వాత మహారాష్ట్ర, హర్యానా, బిహార్, ఒడిశా వంటి కీలక రాష్ట్రాలను ఎన్డీఏ తిరిగి కైవసం చేసుకుంది. తాజాగా అసోంలో హిమంత బిశ్వ శర్మ రెండోసారి అధికారం నిలబెట్టుకోవడం, పశ్చిమ బెంగాల్లో టీఎంసీని ఓడించడంతో ఎన్డీఏ మళ్లీ తన శిఖరాగ్ర స్థాయికి చేరింది. దీంతో గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు గంగానది ప్రవహించే అన్ని రాష్ట్రాలు (ఉత్తరాఖండ్, యూపీ, బిహార్, బెంగాల్) ఎన్డీఏ పాలన కిందకు వచ్చినట్లయింది. ఈ విజయాలతో దేశ జనాభాలో సుమారు 72 శాతం మంది ఇప్పుడు ఎన్డీఏ పాలనలో ఉన్న రాష్ట్రాల్లోనే నివసిస్తున్నారు. 2024 ఫలితాలను ఒక మేల్కొలుపుగా తీసుకుని, రాష్ట్రాల్లో పార్టీని బలోపేతం చేయడంలో బీజేపీ అద్భుతమైన కమ్ బ్యాక్ కనిపించింది

## జూన్ 1 నుంచి దక్షిణ కోస్తా

# రైల్వే జోన్ కార్యకలాపాలు

విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు కల సాకారమైంది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ను ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కొత్త జోన్ 2026, జూన్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభిస్తుందని నోటిఫికేషన్లో పేర్కొంది. దీంతో, భారతీయ రైల్వేలో దక్షిణ కోస్తా రైల్వే 18వ జోన్గా అవతరించనుంది. పునర్విభజన చట్టం-2014లో ఇచ్చిన హామీ మేరకు ఈ జోన్ను ఏర్పాటు చేశారు. ఈ కొత్త జోన్ పరిధిలోకి ప్రస్తుతం ఉన్న గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్లు వస్తాయి. అదేవిధంగా, ప్రస్తుత వాల్తేరు డివిజన్ను విభజించి, దానిలోని కొంత భాగాన్ని విశాఖపట్నం డివిజన్గా ఏర్పాటు చేసి కొత్త జోన్లో కలుపుతారు. మిగిలిన భాగాన్ని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ను ఏర్పాటు చేసి, దానిని ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో ఉంచుతారు

# ఏఐని సరిగ్గా వినియోగిస్తే అందరికి మేలు

లభ్యత, పటిష్టమైన ప్రాథమిక సౌకర్యాలతో సహా అన్ని మౌలిక సదుపాయాలు తెలంగాణలో ఉన్నాయని, భవిష్యత్ అవసరాలను తీర్చడానికి విద్యుత్ ఉత్పత్తిని విస్తరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలతో పాటు, అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్ వంటి కీలక మౌలిక సదుపాయాలు ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్ల కోసం ప్రణాళికలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.రాష్ట్రంలో పటిష్టమైన శాంతిభద్రతలు ఉన్నాయని, మొత్తం మూడు ప్రాంతాలుగా విభజించి అభివృద్ధిని సాధిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్తో ముందుకు సాగుతోందని యువత నైపుణ్యాలను పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించామన్నారు. అధునాతన శిక్షణను అందించడానికి ఐటీఐలను ఏటీసీలుగా ఉన్నతీకరిస్తున్నట్లు తెలిపారు. వ్యాపార సౌలభ్యానికి తెలంగాణ అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తోందని, ఫార్మా, ఐటీ, డేటా సెంటర్ల వంటి రంగాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందిస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# ఢిల్లీలో కూడా ఇలాగే గెలిచారు

ఎన్నికల్లో తాను 30 వేల ఓట్ల మెజారిటీతో గెలిచానని, కానీ ఓట్ల తొలగింపు తర్వాత మూడు వేల ఓట్లతో ఓడిపోవాల్సి వచ్చిందని అన్నారు. మహారాష్ట్ర సహా వివిధ రాష్ట్రాల్లో కూడా ఇలాగే జరిగిందని అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని హెచ్చరించారు.

# మెట్రో ఫేజ్-2 విస్తరణపై కేంద్రంతో చర్చలు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టీమ్ను కూడా మే నెలాఖరులోగా ప్రకటించే అవకాశం ఉంది. సామాజిక న్యాయం పాటించేలా మాదిగ, లంబాడ, మైనారిటీ వర్గాల నుంచి వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమించాలని అధిష్ఠానం యోచిస్తోంది. మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్గా కొనసాగుతుండగా ఇతర కమిటీల్లో కొత్త ముఖాలకు చోటు కల్పించనున్నారు.

# దేవాదాయ శాఖ మంత్రి కాదు,దైవద్రోహ శాఖ మంత్రి

నినాదాన్ని డబ్బుతో ముడిపెడితే ఆ తర్వాత ఏం జరుగుతుందో ఇప్పటికే ఉన్న ట్రెండ్ ద్వారా స్పష్టమవుతోందని వెల్లడించారు. ఈ సందర్భంగా పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే.. జై శ్రీరామ్ భారత మాతా కీ జై అంటూ బండి సంజయ్ ట్వీట్ చేశారు.

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. రైతు హంతక ప్రభుత్వమే

అందుబాటులో ఉంచాల్సింది పోయి, ఎరువుల కష్టాలను మరింత ఎక్కువ చేసేలా రూపొందించిన యాప్ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు.మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లు ఇప్పుడు ఏకంగా యూరియా అమ్మకాలపై బ్యాన్ విధించడం దుర్మార్గం అని మండిపడ్డారు.ఒకవైపు పెరిగిన ఎరువుల ధరలు, మరోవైపు యూరియాపై ప్రభుత్వ అనధికారిక బ్యాన్ రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా సరఫరాపై దృష్టి సారించడం మానేసి, యూరియా వినియోగం తగ్గించాలంటూ రైతులకు చెప్పడం, డబ్బులు వెచ్చించి ప్రచారం చేయడం హాస్యాస్పదం అని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో దారుణంగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వ తీరు వల్ల ఒకవైపు రైతులు తీవ్ర ఆందోళనలో ఉంటే ప్రభుత్వం వారోత్సవాలు నిర్వహిస్తుండటం వారిని అవమానించడమే అని మాజీమంత్రి హరీశ్ రావు అన్నారు. 'రైతు బంధు ఇవ్వడంలో ఫెయిల్. బోనస్ చెల్లించడంలో ఫెయిల్. పంట బీమా పథకం అమలులో ఫెయిల్.రుణమాఫీ చేయడంలో ఫెయిల్. యూరియా సరఫరాలో ఫెయిల్. పంట కొనుగోళ్లు చేయడంలో ఫెయిల్. కొన్న పంటకు బోనస్ పైసలు ఇవ్వడంలో ఫెయిల్'అని మాజీమంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.'ఈ వైఫల్యాలను కవర్ చేసుకోవడానికి వారోత్సవాల పేరిట డ్రామా చేసినంత మాత్రాన రైతుల ఉసురు తీసుకుంటున్న పాపం రేవంత్ రెడ్డికి తగలకుండా పోదన్నారు.రైతు డిక్లరేషన్ పేరిట నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు.రైతులు నిలదీతకు బయపడి అధికారులు రైతు వేదికల నుంచి పారిపోయే పరిస్థితి రావడం మీ పాలనా వైఫల్యానికి నిదర్శనం అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వలే నిరంతరం యూరియా అమ్మకాలు కొనసాగించాలని, అనధికారిక బ్యాన్‌ను ఎత్తివేయాలని మాజీమంత్రి హరీశ్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సుప్రీంకోర్టులో పెరగనున్న జడ్జీల సంఖ్య

అందుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది. పెంచిన జడ్జీల జీతభత్యాలు, సిబ్బంది ఖర్చులు, ఇతర మౌలిక సదుపాయాల వ్యయాన్ని భారత సంఘటిత నిధి నుంచి భరించనున్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(1) ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించే అధికారం ఉంది. ఈ నేపథ్యంలో 1956 నాటి చట్టాన్ని సవరించడం ద్వారా ప్రభుత్వం ఈ మార్పులు చేస్తోంది. గతంలో కూడా పలుమార్లు జడ్జీల సంఖ్యను పెంచారు. చివరిసారిగా 2019లో జడ్జీల సంఖ్యను 30 నుంచి 33కి పెంచారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టనుంది.

## అయిల్ ఫామ్‌తో అధిక లాభాలుపంట

# మార్పిడి,నూతన వంగడాలపై దృష్టి పెట్టాలి

**- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**నిర్మల్ - భైంసా:** రైతులు అయిల్ ఫామ్ పంట సాగు ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలిపారు. భైంసాలోని శ్రీ బంకెట్ హాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని రైతులు ఈ పంటను సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో సుమారు 4200 ఎకరాల్లో అయిల్ ఫామ్ సాగు జరుగుతుందని తెలిపారు.అయిల్ ఫామ్ నాటిన తరువాత తొలి మూడు సంవత్సరాల పాటు అంతర పంటలు సాగు చేసే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో 20 వేల ఎకరాల వరకు విస్తరించినట్లయితే ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమ స్థాపనకు అవకాశాలు ఉన్నాయని చెప్పారు.పంట మార్పిడి పద్ధతులను అనుసరించడం ద్వారా రైతులు లాభాల బాట పడతారని, ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందుల అధిక వినియోగం ప్రజల ఆరోగ్యానికి హానికరమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ రైతులను సన్మానించారు. ఉద్యానవన శాఖ అధికారులు అయిల్ ఫామ్ సాగుపై ప్రెజెంటేషన్ ఇచ్చి రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మెల్ల దత్తాత్రి,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ బాలు నాయక్,ఏడీఏలు వీణ,శ్రీనివాస్ రాజు,ఉద్యానవన శాఖ అధికారి జావీద్ పాషా,వ్యవసాయ శాఖ అధికారులు, సర్పంచ్‌లు,రైతులు పాల్గొన్నారు.

# రైతుల శ్రేయస్సుకై కృషి చేస్తాం "కొత్వాల"

**పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా**

**కొత్వాల పదవి బాధ్యతల స్వీకారం**



పాల్వంచ (తెలంగాణ వాణి) రైతుల శ్రేయస్సుకై సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ సహకార సంఘం అధ్యక్షులుగా కొత్వాల తోపాటు పాలకవర్గం సభ్యులు తిరిగి పదవి భాద్యతలు స్వీకరించారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సొసైటీ పర్సన్ ఇంచార్జి ఎం.జయశ్రీ నుండి కొత్వాల తోపాటు వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, సభ్యులు బుడగం రామ్మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, సామా జనార్ధనరెడ్డి, భూక్యా కిషన్, యర్రంశెట్టి మధుసూదన్ రావు లు పదవి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతుల బాగోగుల కోసం తిరిగి పాలకవర్గాలను నియమించిన తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం రైతులకు అందుబాటులో వుంటూ, వారి శ్రేయస్సుకై కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా చేపట్టే సంక్షేమ కార్యక్రమాలను రైతులకు అందేలా కృషి చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ జి.లక్ష్మీనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంటల విభిన్నీకరణ, ప్రత్యామ్నాయ సాగుతోనే రైతులకు ఆర్థిక భరోసా

**నీటి సంరక్షణ పద్ధతులు, మిశ్రమ పంటల సాగుపై**

**రైతులు అవగాహన పెంచుకోవాలి**

**ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు**



కొత్తగూడెం (తెలంగాణ వాణి) రైతులు కేవలం సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల సాగును విస్తరించుకోవాలని ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని భువన గార్డెన్స్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, రెండవ రోజు "ఉద్యాన పంటల సాగు"పై నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంటల విభిన్నీకరణ అత్యంత ఆవశ్యకమని, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని సూచించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన డ్రిప్ ఇరిగేషన్ ఆటోమేషన్, సిరికల్చర్, ఆయిల్ పామ్ స్టాళ్లను ఆయన పరిశీలించి, ఆధునిక పద్ధతులపై ఆసక్తిగా ఆరా తీశారు. నీటి సంరక్షణ పద్ధతులు పాటించడం వల్ల సాగు ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయని, వాతావరణ మార్పులను తట్టుకునే పంటలపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు హితవు పలికారు. నిపుణులు వివరించిన సాగు మెళకువలను పాటించి రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుదల వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులు క్షేత్రస్థాయిలో వివరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జె. కిషోర్, ఉద్యాన అధికారి డి. దేవప్రసాద్, హెచ్.ఈ.ఓ వసంత, టిపిసిఎస్ అధ్యక్షులు మండే హనుమంతరావు, ఏ.ఓలు, ఏ.ఈ.ఓలు, రైతులు పాల్గొన్నారు.

# చిన్నాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనుల వేగవంతం,




జగిత్యాల /బుగ్గారం :5 మే (తెలంగాణ వాణి విలేకరి) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ గట్టు శారద గంగారాం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.. ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ శోకకుండా ఓరెస్ ప్యాకెట్లు. చల్లని పానీయములు మజ్జిగ ప్యాకెట్లు సర్పంచ్ గట్టు శారద గంగారం పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ వార్డు సభ్యులు కుంటాల నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూలీలకు ఎండల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేస్తూ ఉదయం వేళల్లో పనులకు హాజరై అప్రమత్తంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు గట్టు గంగారం ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం రమేష్ కారోబార్ పరిమాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే అమరుల చరిత్రను తెలిపేందుకే కార్మిక ఉత్సవ్

**రేపు మేడే వారోత్సవాల ముగింపు సభ**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్**



కొత్తగూడెం (తెలంగాణ వాణి) సిఐటియు కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక ఉత్సవ్ మేడే వారోత్సవాలు మే 1 నుండి 7వ తారీకు వరకు నిర్వహణలో భాగంగా హనుమాన్ బస్తి సెంటర్ నందు నాలుగవ రోజు మేడే వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పాల్గొని మాట్లాడుతూ నేడే వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న కార్మిక వర్గానికి సహకరిస్తున్న ప్రజానీకానికి అభినందనలు తెలిపారు. మేడే వారోత్సవాలు కార్మిక ఉత్సవ్ ముగింపు సభ మే 7వ తేదీన బస్టాండ్ సెంటర్లో సాయంత్రం 5 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. అన్ని రంగాల కార్మికులు అత్యధిక మంది హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. సభను ఉద్దేశించి భూక్యా రమేష్ మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చి, కార్మిక హక్కులను కాలరాసే విధంగా కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పద్ధతికి వ్యతిరేకంగా కార్మికులు, ప్రజలు కలిసి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు . స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో, మేడే అమరవీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన 28 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నూతనంగా కార్మికులకు వ్యతిరేకంగా హక్కులను భక్షించే పద్ధతిలో బిజెపి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులపై పెను భారాన్ని మోపుతూ ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత కార్మిక వర్గంపై పెత్తనం చెలాయించాలని కార్మికుల శ్రమను దోచుకొని పెట్టుబడిదారులకు, బడా యాజమాన్యాలకు ఊడిగం చేస్తూ అధికార దాహంతో తను ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్న బిజెపి మతోన్మాద విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని వారు అన్నారు . కార్మికులు కష్టించి పనిచేసే భారత దేశ ఉత్పత్తిలో భాగస్వాములు అవుతున్న కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక వ్యతిరేక విధానాలపై చైతన్యవంతమైన ఉద్యమాలు నిర్మించాలని సిఐటియు పిలుపునిస్తుందన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం కార్మికులు పోరాటం చేస్తున్నప్పుడు ప్రజలు వెన్నంటే ఉండి కార్మికులకు అండగా నిలబడాలని వారి పోరాటాలకు సంపూర్ణ మద్దతు తెలియజేసి కార్మికులు కర్షకులు ఐక్యంగా బిజెపి చేస్తున్న ప్రజా , కార్మిక వ్యతిరేక విధానాలను మతోన్మాద విధానాలను అర్థం చేసుకొని చైతన్యవంతంగా ముందుకు అడుగులు వేయాలని కార్మిక వర్గాన్ని రక్షించి భారతదేశాన్ని కాపాడాలని కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. వాడవాడల మేడే అమరవీరుల త్యాగాలను వారి ఔన్నత్యాన్ని ప్రస్తుత మార్గదర్శకాన్ని వివరించడానికి సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను కర్షకులను చైతన్యం చేస్తూ కార్మిక ఉత్సవ్ పేరుతో వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. నివాస ప్రాంతాల వద్ద జరుగుతున్న కార్మిక ఉత్సవము మే ఒకటి నుండి ఏడవ తారీఖు వరకు నిర్వహిస్తున్నట్లు ఈ వారోత్సవాలలో కార్మికులు కుటుంబాలతో సహా పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు .

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు లిక్కి బాలరాజు అంబాల దుర్గమ్మ సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘం బ్రాంచ్ నాయకులు గూగులోత్ సక్రాం, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు మందా నాగకృష్ణ, సీనియర్ నాయకులు ఎంఎస్ రాజు, మాజీ కౌన్సిలర్ వాసా భారతి స్వచ్ఛమిత్ర యూనియన్ కార్యదర్శి నిహారిక సిఐటి నాయకులు గిరి ప్రసాద్ విజయ్ మోహన్ రాజారాం అల్తాఫ్ శ్యామ్ బస్తీ పెద్దలు ఎండి సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ మత్తు రహిత భారత్ గా నిర్మిద్దాం.

**సంకల్ప స్వచ్ఛంద సేవా అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్**



హుస్నాబాద్ మే 5 (తెలంగాణ వాణి ఆర్ సి) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోసంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యువజన అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్ర బోస్ విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ నేడు సమాజంలో మాదక ద్రవ్యాలు డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా మారాయని, వీటి బారిన యువత పడడం ఆందోళన చెందాల్సిన విషయమన్నారు. సుమారుగా 30 శాతం యువత వీటి బారిన పడి నిర్వీర్యమైతున్నారని గణాంకాల ద్వారా తెలుస్తుందని ఆయన ఆందోళన చెందారు. మద్యపానం, పొగాకు, వైట్నర్, ట్యూబ్ సొల్యూషన్ ఇలాంటి రూపంలోసమాజం లోని అన్ని వర్గాల ప్రజలను పీడిస్తున్న సామాజిక సమస్య ఈ మారకద్రవ్యం అన్నారు. ఈ డ్రగ్స్ బారిన పడిన వాళ్ళు ఆరోగ్య సమస్యలు బుద్ధి మందగించడం, చూపు, వినికిడి, ఊపిరితిత్తులు కాలేయం క్యాన్సర్ బారిన పడడం మాణిక్ మానసిక సమస్యలు నియంత్రణ కోల్పోవడం లాంటి సమస్యలు ఎదురవుతు న్నాయని, సమాజంలో హింస అశాంతి పెరగడానికి అవకాశాలుగా మారుతు న్నాయని తెలిపారు.పెద్దల మాట సద్ది మూట అన్నట్టు యువత మంచి వారి స్నేహం చేయాలని చెడు స్నేహం పది రూపాయలు ఇచ్చి విడిపించుకోవాలని పెద్దల సూక్తి ముఖ్యమని యువతను కోరారు చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రుల కలలు నిజం చేసేందుకు యువత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని అన్నారు నషా ముక్త భారత్ అనే సంకల్పము తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని సమాజాన్ని చేయాలనే ధోరణి తో ఇలాంటి డ్రగ్స్ వాడుతున్నారు అన్నారు . యువత వారి యొక్క సంతోషాన్ని క్లబ్బుల్లో, గడపకుండా, సమాజ హితం కోసం దేశ అభివృద్ధిలో దేశ సేవలో సంతోషాన్ని వెతుక్కోవాల్సిన అవసరం ఎంతైనా యువతతోనే ఉందని అన్నారు. యువత యొక్క విజ్ఞానము తెలివితేటలు, చదువు, సంస్కారం, వ్యక్తిగత స్వార్థం కాకుండా కుటుంబం సమాజం దేశం కోసం ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు.

# హోంగార్డ్స్ సేవలు వెలకట్టలేనివి అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ

హైదరాబాద్ / శేరిలింగంపల్లి (తెలంగాణ వాణి విలేకరి) సైబరాబాద్ పోలీస్ పరిధిలోని హోం



గార్డ్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ మొదటి జనరల్ బాడీ మీటింగ్ మంగళవారం నాడు సైబరాబాద్ సీపీ ఆఫీస్ లో ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సొసైటీ కార్యకలాపాలు, సభ్యుల సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలు ఆర్థిక వ్యవహారాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.అడ్మిన్ డీసీపీ మతి టి. అన్నపూర్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలోని మొట్టమొదటి గా ఏర్పాటు చేసిన సైబరాబాద్ హోం గార్డ్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మంచి స్థాయిలో పనిచేస్తోందన్నార్ సభ్యులకు అన్ని విషయాలను పారదర్శకంగా తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. సొసైటీకి సభ్యుల నుంచి మంచి సహకారం లభిస్తోందని, ఇదే విధంగా కొనసాగించాలని సూచించారు. సభ్యుల సంక్షేమానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టి, అవసరమైన తీర్మానాలను అమలు చేస్తామని తెలిపారు. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ సహకారంతో సొసైటీ విజయవంతంగా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ కోపరేటివ్ సొసైటీ ఇంచార్జి ఎస్సై మల్లేశం తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, అడ్మిన్ ఏడీసీపీ ఎఫ్. రెహమాన్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, హోంగార్డ్స్ వెల్ఫేర్ ఆర్ఐ విజయానంద్, సైబరాబాద్ కోపరేటివ్ సొసైటీ ఇంచార్జి ఎస్సై మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# 53వ డివిజన్ లో ఓపెన్ జిమ్ ప్రారంభం



కరీంనగర్ టౌన్:మే 05 (తెలంగాణ వాణి) నగరంలో ని 53 వ డివిజన్ లో డా॥బి.ఆర్.అంబేద్కర్ మెమో రియల్ క్లబ్ అభివృద్ధికి కొంపెల్లి రమణ్ నాయకత్వం ఒక మైలురాయి.వారు క్లబ్ అధ్యక్షులుగా ఉన్న సమ యంలో ?70,00,000/- అక్షరాల డెబ్బై లక్షల రూపాయిల ప్రభుత్వ నిధులను సమకూర్చి, సంవత్సరాలుగా నిలిచి పోయిన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించి క్లబ్‌కు ఒక కొత్త రూపాన్ని తీసుకువచ్చారు.ప్రస్తుతం వారు 53వ డివిజన్ కార్పొరేటర్ గా గెలుపొందిన తరువాత వారి చొరవతో మంజూరు అయినటువంటి 11 రకాల వ్యాయామ పరికరాలతో కూడిన ఓపెన్ జిమ్,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభమై ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో గర్వకారణం. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులను సమకూర్చి,53వ డివిజన్ ను అభివృద్ధి చేసి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలనే వారి దృఢ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోంది.

# పర్సనల్ మేనేజర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన "తిరుపతి"

**మర్యాదపూర్వకంగా కలిసిన కొత్తగూడెం ఐఎన్టియూసి నేత రజాక్**



కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) కొత్తగూడెం ఏరియా జిఎం ఆఫీస్ నందు పర్సనల్ మేనేజర్ గా ఎల్ తిరుపతి నూతనంగా మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎల్.తిరుపతి ను ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియూసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి,పూల బొకేతో సన్మానించడం జరిగింది. అనంతరం రజాక్ మాట్లాడుతూ కార్మికులకు రావలసిన ప్రమోషన్స్ ఇంక్రిమెంట్స్ సకాలంలో ఇచ్చే విధంగా చూడాలని కోరారు. అలాగే కార్మికుల సంక్షేమం సమస్యల పరిష్కారం సంస్థ అభివృద్ధికి పరస్పర సహకారం అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. యాజమాన్యం, కార్మికుల సత్సంబంధాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.తిరుపతి పర్సనల్ మేనేజర్ తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తారని, కార్మికులకు న్యాయం చేసేలా సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివైపియం హరీష్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ మెంగని.అశోక్, పోశం శ్రీనివాస్, ఎం. కొమరయ్య, ట్రెజరర్ భీముడు, సీనియర్ నాయకులు జిదుల రాజేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎం.డి.సత్తార్ పాషా,ఈ.మోహన్ రెడ్డి సిహెచ్ సంగగారావు(సాగర్) డి.శంకర్ బాబు, కే కుమార్, ఐఎన్టియుసి నాయకులు కలవల శ్రీనివాస్, ఎస్డి.యాకుబుద్దీన్, సలిగంటి తిరుపతి, వల్లాల సాంబశివరావు, సాంబయ్య, రామ్మోహన్ రావు, బింగి.గోపాల్, కే నాగేశ్వరరావు, సీతారాం, షేక్. ఖాజా పాషా, లగ్గాల అజయ్, వేణుగోపాల్, సత్య శివరాం, బెంజిమెన్,కార్తీక్, కిషోర్, అరవింద్, నాయకులు, కార్యకర్తలు, ఆల్ కమిటీ మెంబర్స్, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రహీంపట్నంలో ఉపాధి హామీ పనుల పరిశీలన

ఇబ్రహీంపట్నం (తెలంగాణ వాణి విలేకరి) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో సిహెచ్ గణేష్ పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న పనులను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు.కూలీలతో మాట్లాడిన ఎంపీడీవో పనులను నాణ్యతతో నిర్వహించాలని, కూలీలందరికీ ఓఆర్ ఏస్ పాకెట్స్ పంపిణీ చేశారు. కూలీలతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఎక్కువ సంఖ్యలో కూలీలు హాజరై ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా పనులు సక్రమంగా చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వంశీ,సర్పంచ్ బండి రాజేష్ పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక పూజలు.



హుస్నాబాద్ (తెలంగాణ వాణి ఆర్ సి) హుస్నాబాద్ పట్టణంలోని ప్రసిద్ధ ఎల్లమ్మ తల్లి ఆలయంలో మునిసిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ తన కుటుంబ సభ్యులతో కలిసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కమిషనర్ కుటుంబాన్ని ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, కుటుంబ సభ్యులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ఈవో పి.కిషన్ రావు కమిషనర్‌కు ఆలయ ప్రతిరూప జ్ఞాపికను అందజేసి సన్మానించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ముగిసిన కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ

### విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కో- ఆప్షన్ సభ్యుల ఎంపిక



వేములవాడ (తెలంగాణ వాణి ప్రతినిధి) : వేములవాడ మున్సిపాలిటీలో కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా, ఏకగ్రీవంగా ముగిసింది. నాలుగు కో- ఆప్షన్ సభ్యుల స్థానాల భర్తీ కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, దుర్గం విజయ పర్శరాము, తుమ్మ జ్యోతి ఇన్నారెడ్డిలను సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎన్నికలు ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి కావడంతో, నూతనంగా ఎన్నికైన నలుగురు సభ్యులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పట్టణ ప్రగతిలో కో- ఆప్షన్ సభ్యుల బాధ్యత ఎంతో కీలకమని, స్థానిక అభివృద్ధిలో వారు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.?ఎన్నికల అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో కౌన్సిలర్లు నూతన సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఈ కో- ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఒక ముఖ్యమైన ఘట్టమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పర్యవేక్షణలో, వారి మార్గదర్శకత్వంలో ఈ ఎన్నిక ఏకగ్రీవం కావడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ ప్రక్రియకు సంపూర్ణ సహకారం అందించిన కౌన్సిలర్లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు వేములవాడ పట్టణ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ?మున్సిపల్ పాలకవర్గం తీసుకునే ప్రతి నిర్ణయం పట్టణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు తమ అనుభవాన్ని, పట్టణ సమస్యలపై ఉన్న అవగాహనను, మరియు విలువైన సూచనలను ఎప్పటికప్పుడు పాలకవర్గంతో పంచుకోవాలని సూచించారు. వారి సలహాలను తప్పకుండా పరిగణనలోకి తీసుకుని, వేములవాడను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గం కలిసికట్టుగా కృషి చేస్తుందని పుల్కం రాజు స్పష్టం చేశారు. పార్టీ కోసం నిరంతరం కష్టపడే ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అన్ని వర్గాల వారికి, పార్టీ కార్యకర్తలకు సముచిత స్థానం కల్పిస్తామని, అందరిని కలుపుకుని పోతామని హామీ ఇచ్చారు.ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం, వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ శ్రేణులు, నాయకులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ సంపత్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,వివిధ వార్డుల ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాగిరెడ్డి పేట మండలానికే మొదటి స్థానం



నాగిరెడ్డిపేట మండలం మే 5:( తెలంగాణ వాణి ప్రతినిధి) ఇటీవల ప్రకటించినటువంటి జిల్లాల వారిగా మండలాల వారిగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులకు ర్యాంకులను విధించడం మొదటి స్థానాలు కామారెడ్డి జిల్లాలోని నాగిరెడ్డిపేట మండలంలానికి రావడం గర్వకారణం . ఇద్దరమ్మాయిల పనులు వేగవంతంగా జరుగుతాయని ఇద్దరమ్మాయిలతో నిర్మాణం పనులు నాగిరెడ్డి పేట మండలం మొదటి స్థానంలో నిలిచిందని ఎంపీడీవో ప్రకటించారు . ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలలో జిల్లాలో నిదురిస్తాను సంపాదించినందుకు గ్రామ కార్యదర్శి కలిసి ఎంపీడీవో మండల ప్రజా పరిషత్ మంగళవారం కేక్ కట్ చేశారు .

ఈ సందర్భంగా కార్యదర్శులు , ప్రవీణ్ కుమార్ ను శారద సత్కరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగుతున్నాయని , చెరుకుగా జరిగేందుకు ఎంపీడీవో అన్ని గ్రామాలలో ఎప్పటికీ అప్పుడు పర్యవేక్షిస్తు , తగిన సూచన సలహాలు ఇస్తూ పనిచేయడం వల్లనే నేడు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని కార్యదర్శులు తెలిపారు .

నాగిరెడ్డి పేట మండలంలో 363 ఇండ్లు మంజూరు అయితే అందులో 355 ఇండ్లు మార్కౌర్లు ఇవ్వగా, బేస్మెంట్ లెవెల్లో 72 ఇండ్లు ఉండగా , రూమ్ లెవెల్లో 43 ఇండ్లు పనులు కొనసాగుతున్నాయని , స్లాబ్ లెవల్లో 137 ఇండ్ల నిర్మాణం దశలో ఉన్నాయని, ఇప్పటికే మండలంలో 62 ఇందిరమ్మ ఇంటూ పూర్తయి లబ్ధిదారులు గృహప్రవేశం చేశారని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపిఓ ప్రభాకర్ చారి , పలు గ్రామాల కార్యదర్శులు , తదితరులు పాల్గొన్నారు .

# మహిళలకు, బాలికలకు ధైర్యం "భరోసా కేంద్రం"

### - భరోసా కేంద్రాన్ని మరియు షీ టీమ్స్ కార్యాలయం పరిశీలన.- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్, మే : 05 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) ఎలాంటి అవసరమైన మహిళలకు, అతివలకు, విద్యార్థినులకు, చిన్నారులకు భరోసా కేంద్రం ధైర్యాన్ని కల్పించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. స్థానిక ఆదిలాబాద్ పట్టణంలోని భరోసా కేంద్రాన్ని మరియు షీ టీం కేంద్రాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు ఎలాంటి వేధింపులకు గాని, దాడులకు గాని గురైన యెడల వెంటనే డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని లేదా భరోసా సెంటర్, షీ టీం ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చని తెలిపారు.

మహిళలపై చిన్నారులపై జరుగు నేరాలు క్రమేపి తగ్గించడం కోసం కృషి చేయాలని సూచించారు. భరోసా సెంటర్ లో, షీ టీం కేంద్రాలలో భార్యాభర్తల మధ్య సమస్యలతో సతమతమవుతున్న దంపతులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహిస్తూ లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకొని న్యాయం చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. దాడులకు, వేదింపులకు గురౌతున్న బాలల పట్ల, మహిళల పట్ల మానవతా దృక్పదం తో పని చేయాలి, వారికి సామాజిక అభద్రతా భావం ఏర్పడకుండా దైర్యం కల్పించాలి. ఎప్పటికప్పుడు న్యాయ సహాయం అందించాలిఅని, వైద్యం, మానసిక దైర్యం కల్పించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల్లో, పట్టణాలు, కాలనీలలో భద్రత చట్టాల అమలు గురించి, పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యల గురించి, అపరిచిత వ్యక్తుల ప్రవర్తన, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని సూచించారు. రద్ధి ప్రాంతాల్లో ఆకతాయిలపై నిగా ఉంచాలి. విద్యాసంస్థల్లో ఎలాంటి సమస్య వచ్చిన, వేదింపులు జరిగిన సమాచారం వచ్చేలా నిఘా ఉంచాలి అని ఆదేశించారు.

### భరోసా సెంటర్ పనితీరు మరియు ఉపయోగం

**రక్షణ కల్పించడం:** హింస, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, పిల్లలకు తక్షణ రక్షణ, భద్రత అందించడం భరోసా కేంద్రాల ముఖ్య లక్ష్యం.

**న్యాయపరమైన సహాయం:** బాధితులకు న్యాయం జరిగేలా చూడటం, చట్టపరమైన ప్రక్రియలలో సహాయం అందించడం.

**వైద్య సహాయం:** బాధితులకు అవసరమైన వైద్య సేవలు, వైద్య పరీక్షలు అందించేలా సహాయం చేయడం.

**సమగ్ర సహాయం:** పోలీస్, వైద్య, న్యాయ సేవలను ఒకే చోట కేంద్రీకరించి, బాధితులకు సమగ్ర సహాయం అందించేలా వ్యవస్థను ఏర్పాటు చేయడం.

**శిక్షలను నిరోధించడం:** బాధితులను త్వరగా గుర్తించి, వారికి తక్షణ సహాయం అందించడం ద్వారా నేరస్థులకు శిక్ష పడేలా చేయడం. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, భరోసా సెంటర్ అధికారిని రూపా రాణి, షీ టీం సిబ్బంది వాణిశ్రీ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యాన్ని కాపాడేలా పండుగల నిర్వహణ చేపట్టాలి.

### - బక్రీద్ పండుగ సందర్భంగా ఖురేషి కులస్తులతో మరియు హిందూ సంఘాలతో సమావేశం.

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్, మే : 05 ( తెలంగాణ వాణి ప్రతినిధి ) మతసామరస్యాన్ని కాపాడుతూ, ఇతరుల మనోభావాలకు కించపరచకుండా పండుగల నిర్వహణ చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. స్థానిక ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఖురేషి కులస్తులతో మరియు డిఎస్పీ కార్యాలయం నందు హిందూ సంఘాలు, గోరక్షక సమితి సభ్యులచే వేరువేరుగా సమావేశం ఏర్పాటు చేసి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. మొదటగా ఖురేషి కులస్తులతో సరైన అనుమతులు పత్రాలు ఉన్న పశువులను మాత్రమే సంహరించాలని, ఆవులను ఎట్టి పరిస్థితుల్లోనూ సంహరించవద్దని సూచించారు. మాంసం ఉండే ప్రదేశంలో జాగ్రత్తలు పాటించాలని పక్షుల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉన్నందున వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఇక హిందూ సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో కూడా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని, అపోహాలు, వదంతులను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్న పోలీసు శాఖకు తెలియజేయాలని తెలిపారు. సొంతంగా వాహనాలను ఆపడం తనిఖీలు చేయడం లాంటివి వద్దని తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఏడు చెక్పోస్టులు ఏర్పాటు చేసి పశువుల అక్రమ రవాణాలను అడ్డుకోవడం జరుగుతుందని, అందులో ఐదు అంతర్రాష్ట్ర చెక్పోస్టులు ఉన్నాయని ఎస్ఐ స్థాయి అధికారి చే పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. పండుగల సందర్భంగా ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు, సోషల్ మీడియా పోస్టులు చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే డయల్ 100 ద్వారా లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు కె నాగరాజు, బి సునీల్ కుమార్, కె ఫణిదర్, కె స్వామి, హిందూ సంఘాల ప్రతినిధులు, గోరక్షక సమితి సభ్యులు, గోశాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన పోలీస్ - మన ఊరు కార్యక్రమం విజయవంతం.!

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్



కోహెడ (తెలంగాణ వాణి విలేకరి) సిద్దిపేట జిల్లా ప్రజలకు పోలీసులకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి స్నేహపూర్వక వాతావరణంలో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన "మన పోలీస్ - మన ఊరు" కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున కోహెడ గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాల్ సందర్శించారు.గ్రామానికి విచ్చేసిన సీపీ కి గ్రామ మహిళలు కోలాటాలతో కళాకారులు డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ పర్యటనలో భాగంగా సీపీ పలు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 30 సిసిటివి కెమెరాలను సిసిటివి కెమెరాలను సీపీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సిపి సందర్శించి నిబంధనలు మాదకద్రవ్యాల వ్యతిరేకత థీమ్‌తో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ఆమె పరిశీలించారు.ఆ తర్వాత స్థానిక పోలీస్ స్టేషన్లో ఆవరణలో మొక్కలు నాటారు,గ్రామస్థులకు హెల్మెట్లను పంపిణీ చేశారు.అన్ని గ్రామాలకు.వాలీబాల్ కిట్లు అందచేత చేశారు పోలీస్ బృందం గ్రామ యువత మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు.ఒగ్గు కళాకారుల ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై కథా రూపంలో అవగాహన కల్పించగా పోలీస్ కళాబృందం డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై పాటల ద్వారా వివరించారు.పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.పోలీస్ కమిషనర్ ప్రసంగం - ముఖ్య అంశాలు ఈ సందర్భంగా సీపీ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏప్రిల్ 1న ప్రారంభమైన మన పోలీస్ - మన ఊరు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది పోలీసులు అంటే బయట వ్యక్తులు కాదు మన పోలీస్ అనే భావన ప్రజల్లో కలగాలి. గ్రామంలో ఏ చిన్న సమస్య తలెత్తినా నిస్సంకోచంగా పోలీసులను సంప్రదించాలి. పిల్లలు తల్లిదండ్రులను సరిగ్గా చూసుకోకపోవడం డ్రగ్స్ మద్యం అలవాట్లు వంటి సమస్యలపై మాకు వినతులు వస్తున్నాయి. వీటన్నింటికీ గ్రామస్తులతో కలిసి పరిష్కారం కనుగొంటాం. మూస పద్ధతిలో కాకుండా ఒగ్గు కథలు పాటలు మరియు వీడియోల ద్వారా ట్రాఫిక్ నియమాలు మద్యం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించడం వల్ల ప్రజల్లో మార్పు వస్తుందని నమ్ముతున్నాం.పోలీసులు కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని చూస్తున్నామని గ్రామ పెద్దలు యువత దారి తప్పకుండా చూసుకోవాలని సూచించారు ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సీపీ విజ్ఞప్తి చేశారు.తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ ఎఆర్ సుభాష్ చంద్రబోస్, ఏసిపి సదానందం, హుస్నాబాద్ సిఐ శ్రీనువాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్ పోలీస్ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# బయో గ్యాస్ ప్లాంట్‌కు భూమి పూజ

### పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ విప్



రాజన్న సిరిసిల్ల,మే 05 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రంలో బయోస్ట్రాటమ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మాణ పనులకు మంగళవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొని ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా

ఆయనతో పాటు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుతో స్థానిక ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందడమే కాకుండా రైతులకు, నిరుద్యోగులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేస్తున్న ఈ ప్లాంట్ ద్వారా వ్యర్థాల నుండి సంపదను సృష్టించే ప్రక్రియ వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి.గితే, ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ధాన్యం ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురండి

**హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ సందర్శనలో కలెక్టర్ హైమావతి**



హుస్నాబాద్ (తెలంగాణ వాణి ప్రతినిధి) రైతులు వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్దే నిర్ణీత తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టుకుని, ఆ తర్వాతే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి విజ్ఞప్తి చేశారు.మంగళవారం ఆమె హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జరుగుతున్న మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో ధాన్యం ఆరబెట్టడం వల్ల అకాల వర్షాలు కురిసినప్పుడు రైతులు భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే రైతులు తమ పొలాల వద్దే ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని సూచించారు.మార్కెట్ యార్డులో స్థలాభావం ఉన్నందున, వరి ధాన్యాన్ని సమీప గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని ఆమె కోరారు. మార్కెట్ యార్డులో ప్రస్తుతం మొక్కజొన్నల కొనుగోలుకే ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేస్తూ,మొక్కజొన్నల విభాగానికి కేటాయించిన స్థలంలో వరి ధాన్యం పోయకూడదని సూచించారు. ముఖ్యంగా మార్కెట్ యార్డులోని పల్లపు ప్రాంతాల్లో ధాన్యం పోయకుండా చూడాలని, ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఏఎంసీ అధికారులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతం పూర్తయి, లోడింగ్‌కు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రైతుల విన్నపం మేరకు వెంటనే సివిల్ సప్లైస్ డీఎంకు ఫోన్ చేసి, ధాన్యం రవాణాకు అవసరమైనన్ని లారీలను తక్షణమే పంపాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఏఎంసీ ఛైర్మన్ కంది తిరుపతి రెడ్డి,ఆర్డీవో రామ్మూర్తి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘాలకు పూర్వ వైభవం...

**పాక్స్ ఛైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి**

**హైకోర్టు తీర్పు మేరకు విధుల్లో చేరిన పాక్స్ పాలకవర్గం**



వేములవాడ,మే 05 ( తెలంగాణ వాణి ప్రతినిధి) : తెలంగాణలో గతంలో రద్దు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పాక్స్) పాలక వర్గాలను తిరిగి పునర్నియమించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్‌గా ఏనుగు తిరుపతి రెడ్డి బాధ్యతలు చేపట్టారు. కోర్టు తీర్పును అనుసరించి ఛైర్మన్‌తో పాటు పాలక వర్గ సభ్యులు మంగళవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఛైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో సహకార సంఘాలకు పూర్వ వైభవం వచ్చిందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలక వర్గం పని చేస్తుందని పేర్కొన్నారు. సంఘం పరిధిలోని రైతులకు అవసరమైన సేవలు మరియు రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు, సహకార సంఘం అధికారులు మరియు పలువురు నాయకులు పాల్గొని కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



జగిత్యాల: మే 05(తెలంగాణ వాణి ప్రతినిధి) జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణానికి చెందిన 55 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 17లక్షల 4 వేల 500 రూపాయల విలువగల చెక్కులను,180 మంది ఆడ బిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకంలో భాగంగా మంజూరైన 2 కోట్ల 10 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి - శ్రీనివాస్, కమిషనర్ సత్య ప్రణవ్, తహశీల్దార్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



జగిత్యాల: మే 05(తెలంగాణ వాణి ప్రతినిధి) వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం కేంద్రం బట్టపల్లి, పోతారం గ్రామాలలో వడ్ల కేంద్రాలను మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ తో కలిసి పరిశీలించారు. అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ నెల రోజుల నుండి వడ్ల కేంద్రాలలో వడ్లు అలాగే ఉంటున్నాయని ఆరోపించారు.ఇప్పటికి తూకం మొదలు కాలేదని, వడ్ల కొనుగోలు పైన ప్రభుత్వానికి ముందు చూపు లేదన్నారు.మ్యాచర్ 16 ఉన్నప్పుడు తూకం వేసిన అది ఆన్లోడ్ అయ్యే సమయానికి 12 , 10 మ్యాచర్ ఉంటుందన్నారు.ధాన్యం బరువు తగ్గిపోవడం వలన రైతు నష్టపోతున్నారని అన్నారు.ఆ నష్టం రైతు పైన వేయకుండా ప్రభుత్వం భరించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో తూకం వేసినప్పుడు ఉన్న బరువుతోనే వారికి చెల్లించాలన్నారు. హమాలి ఇబ్బంది లేకుండ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడారు.

# దళిత క్రైస్తవుల సన్నాహక సదస్సును

# విజయవంతం చేయాలి...

**పాస్టర్ల అసోసియేషన్ పిలుపు**



వేములవాడ,మే 05 (తెలంగాణ వాణి ప్రతినిధి) : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండల కేంద్రంలోని సత్యపాల్ ఫెయిత్ ప్రేయర్ హౌస్‌లో మంగళవారం వేములవాడ నియోజకవర్గ క్రిస్టియన్ పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు బొలుమల్ల జీవన్ (ఇండియా) మాట్లాడుతూ దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. 1950 నాటి పాత రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రాతిపదికగా తీసుకుని తీర్పు ఇవ్వడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ నెల 12-05-2026న ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నిర్వహించనున్న 'దళిత క్రైస్తవుల సన్నాహక సదస్సు'కు మందకృష్ణ మాదిగ విచ్చేస్తున్నారని, ఈ కార్యక్రమాన్ని వేములవాడ నియోజకవర్గంలోని పాస్టర్లందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం జరిగే ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ ప్రెస్ మీట్‌లో జిల్లా జాయింట్ సెక్రెటరీ సుంకే జోసెఫ్ పాల్, వేములవాడ మండల అధ్యక్షులు పసుల ప్రసాద్, ఉపాధ్యక్షులు గోగులకొండ అహరోన్, ప్రధాన కార్యదర్శి నేదూరి ఏసుపాల్, సహాయ కార్యదర్శి బైరి క్రీస్తు దాసు, కోశాధికారి తంగేళ్ల సత్యపాల్, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ చిట్యాల రాజు, ఇల్లంతకుంట మండల అధ్యక్షులు దొబ్బల ఏసుదాసు,తాళ్లపల్లి ఇరిమియా,ప్రసంగి,ప్రసాద్, ఎంఆర్పీఎస్ నాయకులు దొబ్బల మోజేష్ పాస్టర్,డేవిడ్ రాజ్,ఎంఆర్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ప్రణాళిక

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**- జలమండలి అధికారులతో సమీక్ష.**



పటాన్ చెరు, మే 5, (తెలంగాణ వాణి రిపోర్టర్): ప్రస్తుత వేసవి కాలంలో కాలనీలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను సమీక్షించాలని జలమండలి అధికారులకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని క్యాంపు కార్యాలయంలో అమీన్పూర్ సర్కిల్, పటాన్ చెరు సర్కిల్ జలమండలి అధికారులతో తాగునీటి పంపిణీ పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆటంకాలు లేకుండా తాగునీరు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. సరిపడ నీరు అందించలేని పక్షంలో.. నూతన బోర్లు వేయడంతో పాటు.. ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని ఆదేశించారు. నూతన కాలనీలకు సైతం మంచినీటి సరఫరా అందించేందుకు పైపులైన్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఈ అంశంపై జలమండలి అండి అశోక్ రెడ్డితో సైతం చర్చించడం జరిగిందని గుర్తు చేశారు. నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సరఫరా తీరుపై సమీక్షించాలని కోరారు. మంచినీటి పంపిణీ పై ప్రజల నుండి ఫిర్యాదులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ప్రధానంగా నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. పాడైన బోర్లు, పైపులైన్‌ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అధికారులు స్పందిస్తూ, ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు త్రవ్వడం, నిల్వ ట్యాంకుల శుభ్రపరిచే పనులు చేపడుతున్నామని వివరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జలమండలి డీజీఎం లు శివకుమార్, శ్రీనివాసరావు, మేనేజర్లు ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం

**- వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి**

**- సమస్యలను ఉన్నతాధికారాలను దృష్టికి తీసుకురావాలి - అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**




జగిత్యాల:మే 05(తెలంగాణ వాణి ప్రతినిధి) వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మంగళవారం యాసంగి (రబీ) 2025-26 వరిధాన్యం కొనుగోలుపై సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్ ) చేతన్ నితిన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రైతులు ప్రభుత్వంపై మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పై నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకం నిలబడితే బాధ్యత సంబంధిత అధికారులు అందరిపై ఉన్నదని అందుకు అనుగుణంగా రైస్ మిల్లర్లు, సొసైటీ సీఈవోలు, ప్యాక్స్ చైర్మన్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు అందరు సమన్వయంతో సకాలంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి యాసంగి (రబీ) 2025 - 26 విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. జగిత్యాల జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం గోడౌన్లలో స్టాక్ ఉన్నదని ఆ విషయం గమనించి సంబంధిత అధికారులు రైతులకు, మిల్లర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సీజన్ కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రైస్ మిల్లర్ల సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని పలు సూచనలు అందించారు. సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోళ్ల లో సమస్యలుంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలే కానీ రైతులను మిల్లుల వద్దకు పంపవద్దని అన్నారు. మిల్లుల వద్ద సమస్యలు ఉంటే అధికారులు మిల్లర్లతో చర్చించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. యాసంగి రబీ 2025 - 26 సీజన్ కు జగిత్యాల జిల్లాలో పెద్ద ఎత్తున ప్యాడి వచ్చిందని అందరం కలిసి సమన్వయంతో సహకారంతో ముందుకెళ్లాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండ చర్యలు తీసుకోవాలని వారికి కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నందున హమాలీల కొరత ఉన్నదని అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనల వల్ల కొన్ని అడ్డంకులు ఉన్న కానీ మిల్లుల వద్ద ధాన్యం అన్లోడింగ్ తొందరగా చేయాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశానికి వచ్చిన మిల్లర్స్, రైతు నాయకులు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాల అందరి సమస్యలు జిల్లా మంత్రిగా నాకు తెలుసు నిత్యం జిల్లాలో అందుబాటులో ఉంటూ ఈ సీజన్ కొనుగోలు పూర్తి అయ్యేవరకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.మొక్కజొన్న రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల ఆర్థిక భారం భరిస్తుందని అన్నారు. రైతులకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉంటారని తెలిపారు. నిబంధన మేరకు ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు పనిచేసి కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లుల వద్దకు ధాన్యం వెనువెంటనే తరలించాలని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు, ఉన్నత అధికారులకు తెలియజేయాలని సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఉన్నతాధికారులు స్పందించాలని అన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గత సంవత్సర సమస్యలను అనుభవంగా తీసుకుని ఈ సంవత్సరం విజయవంతంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెహికల్ ట్రాకింగ్ మరియు ఇతర నూతన నిబంధనల వల్ల ఈ సంవత్సరం కొనుగోళ్లు కాస్త ఆలస్యం అయినది అన్నారు. అదేవిధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం మిల్లులకు తరలించాలని అన్నారు. కేటాయించిన అధికారులు నిత్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ సకాలంలో కొనుగోలు పూర్తి చేయాలని అన్నారు. రైతు సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో దాదాపు 440 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలోని నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోళ్లలో జాప్యంకు గల కారణాలను నిర్వాహకులను కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గన్నీల కొరత లేదని, ప్రస్తుతానికి 60 వేల కృపాసిటీ స్టోరేజ్ ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత కార్మికులకు సంబంధించిన 38 గోడౌన్లను ఇవ్వాలని సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. జిల్లాలో హమలీల కొరత లారీ ట్రాన్స్పోర్ట్ కొరత ఉందని దృష్టికి వచ్చిందని అన్నారు. లారీల కొరత ఉన్నట్లయితే అందుబాటులో ఉన్న ట్రాక్టర్స్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. అమాలీల కొరత ఉంటే ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని తెలిపారు. మిల్లుల వద్ద ప్రాబ్లమ్స్ ఉంటే వేరే మిల్లులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వేగవంతంగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్ఫలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని తగిన ముందస్తు ఏర్పాట్లకు సిద్ధంగా ఉండాలని అన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ యాసంగి (రబీ) 2025 -26 వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు వివరించడం జరిగింది. అనంతరం రైస్ మిల్లుల యజమానులు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు, సిఇఓ లు, డిటి లు, ఏపియం లు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తీరును, కొనుగోలు జరుగుతున్న తీరును స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) బి. ఎస్ లత, డి ఎస్ ఓజితేందర్ రెడ్డి, డియం జితేంద్ర ప్రసాద్, సంబంధిత శాఖ జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, రెవెన్యూ, పోలీస్, ట్రాన్స్పోర్ట్ అధికారులు, రైస్ మిల్లుల యజమానులు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యాలు, రైతు నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సి ఈ ఓ లు, డిటి లు, ఏపీఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana



### హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాల కు మౌలిక సదుపాయాలకై

## ఆదేశాలు జారిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, మే 05 ( తెలంగాణ వాణి ప్రతినిది ) తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను తక్షణమే అభివృద్ధి చేయాలని సిద్ధిపేట జిల్లా కలెక్టర్‌తో పాటు శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్‌కు మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు,విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, ప్రస్తుత భవనాల విస్తరణతో పాటు కొత్త అకాడెమిక్ భవనాల నిర్మాణం, బాలురు మరియు బాలికల కోసం అదనపు హాస్టల్ వసతి ఏర్పాటు, అలాగే కాలేజీ బస్సు సౌకర్యాల పెంపుదలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, ఆధునిక ల్యాబ్ సదుపాయాలు, ఉచిత గేట్ మరియు ఐ ఇ ఎస్ కోచింగ్, డిజిటల్ లైబ్రరీ, డిజిటల్ తరగతులు, స్టడీ హౌర్స్, ఆర్టీసీ బస్సు సౌకర్యం, మెరుగైన ప్లేస్‌మెంట్ అవకాశాలు మరియు ఆహ్లాదకరమైన క్యాంపస్ వాతావరణంతో హుస్నాబాద్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు అందిస్తున్నదని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ మరియు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సతీష్ కుమార్‌లను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు, ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్టీసీ మరియు యూనివర్సిటీ బస్సు సౌకర్యాలు కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి, అధ్యాపక బృందంతో పాటు విద్యార్థులు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు, ఇదిలా ఉండగా, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, హుస్నాబాద్ (శాతవాహన విశ్వవిద్యాలయం - కరీంనగర్)లో 2026-27 విద్యా సంవత్సరానికి బీ టెక్ ప్రవేశాలు జూన్-జూలై నెలల్లో ఈఏ పి సీ ఈ టీ కౌన్సెలింగ్ ద్వారా ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు ఈ ఏ పి సీ ఈ టీ కోడ్ ఎస్ యూ సి ఈ ద్వారా ప్రవేశాలు పొందవచ్చు. కళాశాలలో సి ఎస్ సి , ఏఐ , ఈ సి ఈ ఐటీ వంటి ఆధునిక కోర్సులు అందుబాటులో ఉండగా, ప్రభుత్వ విశ్వవిద్యాలయం పరిధిలో నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ గ్రామీణ మరియు పట్టణ విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తుకు మార్గం చూపుతోందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## జనగణనలో కులగణన చేపట్టాలి

### కేంద్ర ప్రభుత్వానికి బీసీ సాధికారిత సంఘం డిమాండ్




వేములవాడ,మే 05 (తెలంగాణ వాణి ప్రతినిధి) : బీసీలకు తరతరాలుగా జరుగుతున్న సామాజిక అన్యాయాన్ని సరిదిద్ది, వారికి రాజ్యాంగబద్ధంగా హక్కులు కల్పించాలని బీసీ సాధికారిత సంఘం డిమాండ్ చేసింది. ఉత్తర తెలంగాణ బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన బీసీ ముఖ్య నేతల సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా దశాబ్దాలుగా రిజర్వేషన్లపై కొనసాగుతున్న 50 శాతం పరిమితిని వెంటనే ఎత్తివేయాలని, జనాభా దామాషాన అన్ని వర్గాలకు వాటా మరియు కోటా దక్కేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జ్యోతిబా పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలను నిజం చేయాలంటే బీసీల కులగణన, రిజర్వేషన్లు మరియు ప్రత్యేక కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు.?కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనగణనలో బీసీ కుటుంబాలను లెక్కించే అవకాశం లేకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలంటే జనగణనతో పాటు కులగణన చేపట్టడం అత్యావశ్యకమని ఆయన పేర్కొన్నారు. జనగణన ప్రశ్నాపత్రంలో 34వ కాలాన్ని చేర్చి, మొత్తం 146 బీసీ కులాల కుటుంబాలను లెక్కించాలని, అప్పుడే బీసీల అసలైన జనాభా సంఖ్య తెలిసి, వారికి అన్ని రంగాల్లో తగిన వాటా లభిస్తుందని విజ్ఞప్తి చేశారు.?రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్థానిక ఎన్నికల్లో, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో మార్చి 17న ఏకగ్రీవంగా బిల్లు నెంబర్ 3, బిల్లు నెంబర్ 4 లను ఆమోదించి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు. ఈ బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, చట్టబద్ధంగా తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే దేశ జనాభాలో సగం ఉన్న మహిళలకు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లులో, వెనుకబడిన వర్గాల మహిళలకు సబ్ కోటా కింద 16.5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.?మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నప్పుడే నిజమైన సామాజిక న్యాయం జరుగుతుందని, అది సంపూర్ణమైన ప్రజాస్వామ్య విజయం అవుతుందని నరేందర్ ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో ఇల్లందుల వెంకటేష్, ఉయ్యాల భూమయ్య గౌడ్, సీహెచ్ రామస్వామి గౌడ్,చేని ఎలపతి, తూము రాజు, కోరేపు నరేష్, సాగరం రాజు, దండ్ల అంజయ్య తదితర జిల్లా స్థాయి నేతలు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ చేసిన 'ప్రభుత్వ విప్'



నకిరేకల్ ( తెలంగాణ వాణి) నకరేకల్ మున్సిపాలిటీ పరిధిలోనే సాయిబాబా మందిరంలో నకిరేకల్, కేతపల్లి, కట్టంగూర్ మండలాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి ఒ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం నకరేకల్ శాసనసభ సభ్యుడు , ప్రభుత్వ విప్ శ్రీ వేముల వీరేశం చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ " రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయి. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామని... ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక భారం కాకుండా కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాల ద్వారా 1,00,116 ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పథక లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చిన్న మిడిసిలేరు సీపీఎల్ సీజన్-6 కరపత్రిక ఆవిష్కరణ

### చర్ల మండలంలో సీపీఎల్-6 సందడి..

### భారీగా జట్ల పాల్గొనాలని నిర్వాహకుల పిలుపు



చర్ల (తెలంగాణ వాణి) చర్ల మండల పరిధిలో ఉన్న చిన్న మిడిసిలేరు గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే చిన్న మిడిసిలేరు ప్రీమియర్ లీగ్ (సీపీఎల్) సీజన్-6కు సంబంధించిన కరపత్రికను గ్రామ ఉద్యోగస్తులు పొడియం నాగేశ్వరరావు (టీచర్, ఎస్.ఏ), మిడియం రామకృష్ణ (టీచర్) చేతుల మీదుగా డిజిటల్ రూపంలో కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహిస్తున్నప్పటికీ, గ్రామం నుండి నాణ్యమైన క్రీడాకారులు వెలుగులోకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న సీజన్-6లో అయినా గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటాలని కోరారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ, మే 8వ తేదీ నుండి సీపీఎల సీజన్-6 ప్రారంభం కానుందని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో చర్ల, దుమ్ముగూడెం, వెంకటపురం ప్రాంతాల గ్రామస్థాయి జట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎల్ చైర్మన్ కాంతారావు, వైస్ చైర్మన్ రాంబాబు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి ఆది, కోశాధికారి దుర్గారావు, సహాయ కోశాధికారి ప్రేమ్, కమిటీ సభ్యులు మనోజ్, కెప్టెన్ నాగరాజు, అన్వేష్, మహేష్, గోపి, సాగర్, రాజు, సోమరాజు, చింటూ, ధోని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొండాయి, చిన్నబోయినపల్లి గ్రామాల్లో ప్రజా దర్బార్ కార్యక్రమం

### జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్.జి



ఏటూరునాగారం (తెలంగాణ వాణి): ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకొని పరిష్కరించాలని మంత్రి సీతక్క ఆదేశాలతో గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్.జి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఏటూరునాగారం మండలంలోని కొండాయి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఉదయం 8గంటలకు చిన్నబోయినపల్లి గ్రామంలోని ఆశ్రమం ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కార మార్గం చూపడానికి మంత్రి సీతక్క సమక్షంలో ఏటూరునాగారం మండలంలోని కొండాయి,చిన్నబోయినపల్లి గ్రామాలలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,రెండు గ్రామాల పరిధిలోని ఫిర్యాదుదారులు తమ స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన విన్నపాలను ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,తమ సమస్యలపై దరఖాస్తులను అందజేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## సత్యనారాయణపురంలో మద్యపాన నిషేధం

### బెల్ట్ షాపులకు రూ.10,000 జరిమానా హెచ్చరిక

### సర్పంచ్ చిక్కాల గౌతమి



చర్ల (తెలంగాణ వాణి) మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామంలో మద్యపాన మహమ్మారిని నిరోధించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం కఠిన నిర్ణయం తీసుకుంది. మే 4వ తేదీన సర్పంచ్ చిక్కాల గౌతమి, ఉపసర్పంచ్ ఆకుల వీర్రాజు నేతృత్వంలో వార్డు సభ్యులు స్వాతి, సోడి రవి, బి. శివరాజు, భిక్షపతి, మహేశ్వరి కలిసి గ్రామంలోని ప్రతి బెల్ట్ షాపును, నాటు సారాయి విక్రయ కేంద్రాలను సందర్శించి అధికారికంగా నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌతమి మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా మద్యం లేదా సారాయి విక్రయిస్తే వారికి రూ. 10,000 జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యపానం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని, అందుకే సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. ఈ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని మద్యపాన రహిత గ్రామం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## భద్రాచలం డిపోలో 'ప్రగతి చక్ర' పురస్కారాలు అందజేత



భద్రాచలం (తెలంగాణ వాణి) ఆర్టీసీలో ఉద్యోగుల్లో ఉత్సాహం నింపడం కోసం విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డ్రైవర్లు, కండక్టర్లు మరియు ఇతర సిబ్బందిని ప్రోత్సహించేందుకు, వారి సేవలను గుర్తించేందుకు సంస్థ 'ప్రగతి చక్ర' పురస్కారాల అవార్డులను ప్రతి ఏటా ప్రదానం చేస్తుంది. ఈ కార్యక్రమం లో భాగంగా ఖమ్మం రీజియన్ వ్యాప్తంగా 56 మంది డ్రైవర్లకు కండక్టర్లకు ఈ ప్రగతి చక్ర పురస్కారాల అవార్డులను అందజేయడం జరిగింది. అందులో భాగంగా భద్రాచలం డిపో నుంచి 19 మంది ఈ అవార్డులకు ఎంపిక అయ్యారు. ఖమ్మం రీజనల్ మేనేజర్ సలీం వీరందరికీ అవార్డులను అందజేశారు. సంస్థ అభివృద్ధికి మరింత కృషి చేయాలని సిబ్బందికి సంబంధించి అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజినల్ మేనేజర్ సలీం, భద్రాచలం డిపో మేనేజర్, సంబంధిత అధికారులు, డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార సంఘం చైర్మన్ గా కొమ్మినేని పాండురంగారావు



జూలూరుపాడు ( తెలంగాణ వాణి ప్రతినిధి) మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పి ఎ సి ఎస్ చైర్మన్గా కొమ్మినేని పాండురంగారావు మంగళవారం తిరిగి బాధ్యతలను స్వీకరించడం జరిగింది. హైకోర్టు తీర్పు మేరకు మరల బాధ్యతలను స్వీకరించారు. ఇన్ని రోజులు పర్సనల్ ఇన్చార్జిగా వ్యవహరించిన శ్రీనివాసరావు, పాండురంగారావుకు శుభాకాంక్షలు తెలియజేసి బాధ్యతలను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డైరెక్టర్లు చైర్మన్ లను చాలా ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ పాండురంగారావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి ముందుకు సాగుతానని, సహకార సంఘం ద్వారా రైతులకు అందించే సేవలను మరింత చొరవ చేస్తానని ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాటు లేకుండా వేగవంతంగా కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకుంటానని రైతుల సమక్షంలో హామీ ఇచ్చారు. రైతు పక్షపాతిగా ఎవరిస్తూ వారికి సకాలంలో ఎరువులు విత్తనాలు అందేలా ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో నరసింహారావు, డైరెక్టర్లు ఎల్లంకి సత్యనారాయణ, చాపల మడుగు రామ్మూర్తి, హేమ్లా, రెడ్డి బోయిన రాము, వెంకయ్య, తిరువెంగళరావు, రామారావు, జవహర్లాల్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను తాత్కాలికంగా చిరు వ్యాపారులకు కేటాయించాలి



చౌటుప్పల్ (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి) చౌటుప్పల్ పురపాలక పట్టణంలోని అసంపూర్తిగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను తాత్కాలికంగా శుభ్రం చేసి చిరు వ్యాపారుల కేటాయించాలని మంగళవారం పురపాలక బి ఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, ఇందిర రాజరత్నం కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. తంగడపల్లి రోడ్డులోని అటవి శాఖ కార్యాలయం గేటు ముందు నుంచి వెనక భాగం గ్రంథాలయం, మున్సిపల్ కార్యాలయం వరకు తాత్కాలికంగా రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. దీంతో మార్కెట్లోని కూరగాయల కోసం ఇతర పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు సులువుగా ఉంటుందని, ప్రస్తుతం రహదారి విస్తరణ పనుల కారణంగా అనేక మంది చిరు వ్యాపారులు రోడ్లపై వ్యాపారం చేయలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుమ్ము, కాలుష్యం కారణంగా ఆరోగ్య సమస్యలు కూడా ఎదుర్కొంటున్నారు. దీంతో భవనంలో పేరుకపోయినా చెత్తాచెదారమును శుభ్రం చేసి చిరు వ్యాపారులకు తాత్కాలికంగా కేటాయించినట్లయితే వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు తగ్గి హైవే పై రద్దీ తగ్గుతుందన్నారు.

## బాసర ఐఐఐటిలో విద్యార్థులకు నైపుణ్యాత్మక విద్యా బోధన అందించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నిర్మల్ (తెలంగాణ వాణి ప్రతినిధి) బాసర ఐఐఐటీలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, యూనివర్సిటీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీకి సంబంధించిన విభాగాలు, మొత్తం విద్యార్థుల సంఖ్య, అందిస్తున్న విద్యా విధానం, అధ్యాపకుల వివరాలు, వసతి సౌకర్యాలు, సదుపాయాలు, విద్యార్థులు సాధించిన విజయాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, క్యాంపస్ విద్యార్థులను ప్రపంచంతో పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా బోధనలో ఆధునిక, సులభతర పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధన సాగించాలని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్న రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులందరికీ ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యను అందించాలని పేర్కొన్నారు. నాణ్యమైన ఆహారం, సురక్షితమైన త్రాగునీరు అందించాలని ఆదేశించారు. యూనివర్సిటీ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన సహకారం అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం యూనివర్సిటీ అధికారులు జిల్లా కలెక్టర్ ను, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్‌లను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో వర్సిటీ ఉపకులపతి గోవర్ధన్, డిఆర్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ పవన్ చంద్ర, యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ నగర్‌లో పెను ప్రమాదం

**పూర్తిగా ధ్వంసం అయిన ఇల్లు**

**పలు విలువైన వస్తువులు, సామాన్లు ఇంటి పైకప్పు రేకులు డ్యామేజ్**



పెద్దపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి ) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ బాపూజీ నగర్ లో పెను ప్రమాదం తప్పింది. కర్రు రమాదేవి-కీశే రాజయ్య ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో ప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళితే. కర్రు రమాదేవి కుటుంబం సోమవారం హనుమాన్ దీక్షాపరులకు మధ్యాహ్నం అన్నదానం (బిక్ష) ఏర్పాటు చేసిన అనంతరం ఇంట్లో వారందరూ ఇతర వనులలో నిమగ్నమై ఉండగా రాత్రి సుమారు 8గం సమయంలో ఇంట్లోని వంట గ్యాస్ లీక్ కావడంతో హనుమాన్ పీఠం వద్ద దీపాల వెలుగుకు లీకయిన గ్యాస్ తో ఒక్కసారిగా మంటలు అంటుకుని పేలుడు సంభవించడంతో గోడలకు పగుళ్లు ఏర్పడ్డాయి. ఇంట్లోని పలు విలువైన సామాన్లు, వాషింగ్ మిషన్, రెండు రూములలోని ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. పేలుడు తీవ్రతతో కుటుంబ సభ్యులు, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురికాగా ఎవరికి ప్రాణ నష్టం జరుగకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు వెంటనే స్పందించి కరెంట్ ఫీజులు తీసివేసి గ్యాస్ సిలిండర్ ను బయటకు తీసుకురావటంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే అగ్నిమాపాక శాఖకు సమాచారం అందించడంతో అగ్ని మాపక సిబ్బంది, స్థానిక వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించి, అంచనా వేసి పంచనామా చేశారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు.

**ఉద్యానవన, ప్రత్యామ్నా పంటలపై ఆసక్తి చూపాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు**




ములుగు (తెలంగాణ వాణి) రైతులకు ఆయిల్ ఫామ్ పంటతో అధిక లాభాలు చేకూరే అవకాశం ఉందని, ఉద్యానవన, ప్రత్యామ్నాయ పంటలపై కూడా రైతులు ఆసక్తి చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఉద్యానవన శాఖ అధికారి డి. సంజీవరావు అధ్యక్షతన మంగళవారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఉద్యానవన పంటల సాగు, ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెరుగుదల, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్ర గేయాలపనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు మాట్లాడుతూ రైతులు సేద్యం చేసే పంటల డిమాండ్ సప్లైలపై ధర నిర్ణయం అవుతుందని,మార్కెట్లో డిమాండ్ కలిగిన పంటలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. నిత్యవసర సరుకుగా ఉన్న వంట నూనె నిల్వలను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, ఆయిల్ పంటకు మంచి డిమాండ్ ఉందని రైతులు ఆయిల్ ఫామ్ పంటపై ఆసక్తి కనబరుస్తూ ఇతర రైతులకు కూడా దాని ప్రయోజనాలను తెలియజేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర్గత పంటలను కూడా సేద్యం చేసుకోవచ్చని దీని ద్వారా రైతులు రెండు పంటల ద్వారా ఆదాయం లభించే అవకాశం ఉంటుందని, ఒకసారి ఆయిల్ ఫామ్ సాగుబడి చేస్తే 30 సంవత్సరాల వరకు నిరంతర పంట దిగుబడితో ఆదాయం సమకూరుతుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్ పంటపై పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలపై ప్రభుత్వం సబ్సిడీ కూడా అందించి రైతులను ప్రోత్సహిస్తుందని తెలిపారు. ముందుగా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 1,069 మంది రైతుకు 3,562.40 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని, ఒక ఎకరాకు ప్రభుత్వం వివిధ అంశాలలో 50 వేల రూపాయల వరకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ఉద్యానవన పంటలకు కూడా సబ్సిడీ అందిస్తుందని రైతులు పంట మార్పిడికి అంతర్గత పంటలు ఉద్యానవన పంటలపై జిల్లా రైతులు ఆసక్తి కనబరచాలని కోరారు.

# సంరక్షణ కేంద్రం పనితీరు మరింత మెరుగుపడే దిశగా చర్యలు చేపట్టాలి



నర్సాపూర్ (తెలంగాణ వాణి ప్రతినిధి) నర్సాపూర్ బాలల సంరక్షణ కేంద్రాల పనితీరు మరింత మెరుగుపడే దిశగా చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నరసాపూర్ పట్టణంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు కంచర్ల వందన గౌడ్, మర్రిపల్లి చందన, అపర్ణ, బి. వచన్ కుమార్ కమిషన్సభ్యులు విస్తృతంగాపర్యటించారు నర్సాపూర్ పర్యటనకు విచ్చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ సీతారెడ్డికి మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ స్వాగతం పలికారు. ముందుగా నరసాపూర్పట్టణంలో వికాసం వికలాంగుల పునరావాసకేంద్రం సందర్శించి బాల బాలికల సంరక్షణ కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారుశారీరక వైకల్యంకలిగిన వికలాంగ చిన్నారిని చూసి చె లించిన హృదయంతో ఆ చిన్నారికి ఆపరేషన్ ద్వారా వైకల్యాన్ని సరిచేసి పౌష్టికాహారంఅందించి విద్యాబుద్ధుల నేర్పించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు.భవిత కేంద్రాలు ఆదర్శవంతంగా పనిచేస్తున్నాయని చిన్నారులకు ఆటపాటలతో కూడిన నైపుణ్యాలు నేర్పుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. శివం పేట బేతని సంరక్షణ ఆశ్రమం పరిశీలించారు.ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలల హక్కుల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని కమిషన్ సభ్యులు జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తూ బాలల హక్కుల ఉల్లంఘనలు, పౌష్టికాహార లోపం, మరియురాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ, మెరుగైన విద్య, ఆరోగ్యం, మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం పిల్లలపై దాడులను అరికట్టడానికి కమిషన్ కట్టుబడి ఉందని, ప్రతి 6 నెలలకు లేదా ఏడాదికి ఒకసారి సంరక్షణ కేంద్రాల పనితీరును సమీక్షిస్తామని కమిషన్ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో మహిళా శ్రీ శిశు సంక్షేమ అధికారి హేమ భార్గవి, రామాయంపేట సిడిపిఓ స్వరూప, డిసిపిఓ నాగరాజు,జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తమ పాలకవర్గాన్ని ఎన్నుకునే హక్కును కాలరాయెుద్దు

- టిపిసిఎస్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలోనే నిర్వహించాలి
- పాలకవర్గాల గడువును పదేపదే పొడిగించడం రాజ్యాంగ విరుద్ధం
- సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




పాల్వంచ (తెలంగాణ వాణి) టిపిసిఎస్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలోనే నిర్వహించాలని, నామినేటెడ్ విధానం ద్వారా పాలకవర్గాలను నియమించాలనుకోవడం సరైంది కాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మంగళవారం పాల్వంచ పట్టణంలోని కృతిక బ్యాంకెట్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (టిపిసిఎస్) ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, ఈ ఎన్నికల ద్వారానే జిల్లా స్థాయిలోని డీసీసీబీకి, రాష్ట్ర స్థాయిలోని టిజిక్యాబ్‌కు ప్రజాస్వామ్య పద్ధతిలో పాలకవర్గాల ఎంపిక జరగాలని ఆయన డిమాండ్ చేశారు. టిపిసిఎస్ లో సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరిన రైతులకు, తమ ప్రతినిధులను ఎన్నుకునే ప్రాథమిక హక్కును ప్రభుత్వం తీసివేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రెండు సార్లు పాలకవర్గాల పదవీకాలాన్ని పొడిగించిన ప్రభుత్వం, మూడోసారి కూడా పొడిగించాలని చూడటం, నామినేటెడ్ పద్ధతిని తీసుకురావడం సహకార వ్యవస్థను నిర్వీర్యం చేయడమేనని విమర్శించారు, టిపిసిఎస్‌కు తక్షణమే ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తూ సిపిఐ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళను చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తక్షణమే మొండివైఖరి వీడి, పారదర్శకంగా ఎన్నికలు జరిపి రైతులకు మేలు చేయాలని సాబీర్ పాషా డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ముత్యాల విశ్వనాథం, సారెడ్డి పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, కె సారయ్య, సలిగంటి శ్రీను, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కమటం వెంకటేశ్వర్లు, ఆర్టీసీ భాస్కర్, భూక్యా దాసురు, ఉప్పుశెట్టి రాహుల్, మువ్వ వెంకటేశ్వర్లు, షేక్ ఫహీం, శంకర్, బంధం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రకు సజీవ సాక్ష్యం ఈ ఇనుప దిమ్మె

**నైజాం గవర్నమెంట్ స్టేట్ రైల్వే లైన్ ఏర్పాటు**







కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి) ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి బొగ్గు గనుల ఆవిర్భావానికి నేటికీ సజీవ సాక్షాలుగా అనేకం ఉన్నాయి. 137 సంవత్సరాల క్రితం నిజాం నవాబు పాలనలో "దక్కన్" కంపెనీగా ఆవిర్భవించిన బొగ్గు గనులు కాలక్రమేణ దక్కన్ కంపెనీ పేరుకు బదులుగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ గా రూపాంతరం చెందింది. అయితే తొలుత "దక్కన్" కంపెనీగా ఏర్పాటైన బొగ్గు గనుల ప్రాంతానికి ఆ కంపెనీ అధికారులు, బొగ్గు గనుల అధికారులు జరుపుకునేందుకు వీలుగా రైల్వే లైను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలోని నిజాం నవాబు పాలనలో భద్రాచల సీతారామచంద్రస్వామి దర్శనానికి వెళ్లే కొంతమంది యాత్రికులు ఇల్లందు, కారేపల్లి పరిసర ప్రాంతాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని అక్కడే ఉంటూ వంటలు చేసుకునే వారిని చరిత్ర చెబుతోంది. ఈ క్రమంలోనే బొగ్గు నిక్షేపాలు బయటపడ్డాయని సజీవ సాక్షాలుగా ఉన్నాయి. కాలక్రమైనా అధికారులు రాకపోకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఇల్లెందులో సింగరేణి చరిత్రకు సజీవ సాక్ష్యంగా గల ఆధారం లభించింది. సింగరేణి బొగ్గు గనులలో బొగ్గును వెలికితీయడం ప్రారంభించిన 1889వ సంవత్సరంలోనే ఇతర ప్రాంతాలకు బొగ్గును రవాణా చేయడానికి 'సింగరేణి కాలరీస్' అను పేరుతో రైల్వే స్టేషన్ ను కూడా స్థాపించడం జరిగిందని ఆ ప్రాంత కార్మిక వర్గం, సింగరేణి అధికారులు కూడాతెలిపారు. ఎంతో ప్రయత్నించగా ఒకచోట ఒక ఇనుపదిమ్మె కనిపించిందని, దానిపై ' ఎన్ . జి. ఎస్. ఆర్. హిల్ అండ్ స్మిత్ మేకర్స్, బ్రైయర్లీ హిల్ , ఇంగ్లాండ్ 1889 ' అని ఉందని ఆయన పేర్కొన్నారు. దీనిని బట్టి 'నైజాం గవర్నమెంట్ స్టేట్ రైల్వే , ఎన్.జి. ఎస్. ఆర్. ' 1889లో సింగరేణి కాలరీస్ రైల్వే స్టేషన్ ను నెలకొల్పినట్లు, ఈ ఇనుపదిమ్మెను ఇంగ్లాండ్ లో ' హిల్ అండ్ స్మిత్ మేకర్స్' తయారు చేసినట్లు స్పష్టమవుతోందని ఆయన తెలియజేశారు. ఇల్లెందులో 137 సంవత్సరాల క్రితం స్థాపించిన 'సింగరేణి కాలరీస్ రైల్వేస్టేషన్ ' సింగరేణి చారిత్రాత్మక వైభవానికి చిహ్నంగా నిలుస్తుందని ఆ ప్రాంత కార్మిక వర్గం అభిప్రాయపడుతోంది.

# ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు శ్రేణులు సన్నద్ధం కావాలి

- 5 రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యవాదులకు ఒక హెచ్చరిక.
- పెరుగుతున్న సవాళ్లను ఎదుర్కోవడంలో కమ్యూనిస్టుల బాధ్యత మరింత పెరిగింది.
- నిరంతర పోరాటాలతోనే సామాన్యుల హక్కుల పరిరక్షణ సాధ్యం.
- మతోన్మాద శక్తుల విస్తరణను అడ్డుకోవడమే ప్రధాన కర్తవ్యం.
- కమ్యూనిస్టు సిద్ధాంతాలే దేశానికి దిక్సూచిగా నిలుస్తాయి.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

పాల్వంచ (తెలంగాణ వాణి) ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు పార్టీ శ్రేణులు నిరంతరం సన్నద్ధం కావాలని, పెరుగుతున్న రాజకీయ సవాళ్లను ఎదుర్కోవడంలో కమ్యూనిస్టుల బాధ్యత మరింత పెరిగిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం పాల్వంచలోని శ్రీ లక్ష్మీ బ్యాంకెట్ హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తూ, దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై కమ్యూనిస్టు కార్యకర్తలు లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. మతోన్మాద శక్తులు బలపడుతున్న తరుణంలో, లౌకికవాదాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాలకు అనుగుణంగా పార్టీ కేడర్ అప్రమత్తంగా ఉండాలని, ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. కమ్యూనిస్టు నాయకులు నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి నమ్మకాన్ని చూరగొనాలని, అప్పుడే బలమైన శక్తిగా ఎదగగలమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా రాజకీయ రిపోర్ట్ ప్రవేశపెటారు. నరాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు సరిరెడ్డి పుల్లారెడ్డి, ఎ. సారయ్య, సలిగంటి శ్రీను, మున్నా లక్ష్మీకుమారి, అడుసుమిల్లి సాయిబాబా వీసంశెట్టి పూర్ణచంద్రరావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కమటం వెంకటేశ్వర్లు, ఆర్జ భాస్కర్, భూక్యా దాసురు, ఉప్పుశెట్టి రాహుల్, మువ్వ వెంకటేశ్వర్లు, ఎస్కె ఫహీం, శంకర్, బంధం నాగయ్య తదితరులు పాల్గొన్నారు




# వరద కాలువ జనరేటర్, ఇరిగేషన్ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు

**భారీ మధ్యతరహానీటి పారుదల**

**శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి.**

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల (తెలంగాణ వాణి) కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గం గుండా ప్రవహించే శ్రీరాంసాగర్ వరద కాలువ గేట్ల అత్యవసర నిర్మాణానికి డీజిల్,జనరేటర్ కు రూ.49 లక్షలు,మెట్ పల్లి ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయ నిర్మాణం కోసం రూ.92 లక్షలు నిధులు తెలంగాణ రాష్ట్ర భారీ మధ్యతరహానీటి పారుదల మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు.ఈ మేరకు స్థానిక విలేకరులతో మంగళవారం జువ్వాడి కృష్ణారావు టెలిఫోన్ లో మాట్లాడుతూ కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ప్రతిపాదన మేరకు తెలంగాణ రాష్ట్ర భారీ మధ్యతరహానీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి ఈ నిధులు మంజూరు చేశారని తెలిపారు.ఈ నిధులతో ఇరిగేషన్ కార్యాలయ నిర్మాణం,జనరేటర్ కొనుగోలు పూర్తి చేయాలని అధికారుల ను కోరారు.ఈ నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర భారీ మధ్యతరహానీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు కృతజ్ఞతలు తెలిపారు.

# టీ ఎస్ ఆర్టీసీలో 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం కండక్టర్ ఉద్యోగ విరమణ

## కండక్టర్ తాతోలు దుర్గాచారికి ఘన సత్కారం



భద్రాచలం (తెలంగాణ వాణి) తెలంగాణా ఆర్టీసీలో 38 సంవత్సరాల సుదీర్ఘ కాలం కండక్టర్‌గా, అనంతరం ఏడీసీగా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన తాతోలు దుర్గాచారిని ప్రమీల సాహిత్య సేవా సమితి (తెలుగులోగిలి-భద్రాచలం) ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ప్రముఖ కవి జి. గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ అభినందన సభలో ఆయన సేవలను కొనియాడారు. అధ్యక్షులు మాట్లాడుతూ, దుర్గాచారి ప్రయాణీకుల మధ్య అంకితభావంతో, అలుపెరుగని కృషితో విధులు నిర్వర్తించి పదోన్నతి పొందారని, ఉద్యోగ విరమణ అనంతరం కూడా కవి, గాయకుడిగా సాహిత్య రంగంలో విశేష సేవలు అందిస్తున్నారని అన్నారు. తెలంగాణ సాహిత్యానికి, ప్రమీల సాహిత్య సేవా సమితికి ఆయన చేసిన సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుభాషా కోవిదులు తాళ్లూరి పంచాక్షరయ్య గారు, దుర్గాచారిని నిరంతర సాహితీ కృషీవలుడిగా అభివర్ణిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఆత్మీయ అభినందన సంచికను డిపో మేనేజర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఒక ఆర్టీసీ ఉద్యోగి ఇంతటి గౌరవాన్ని అందుకోవడం ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లయన్ గోళ్ళ భూపతిరావు, లయన్ జి మాధవరెడ్డి, డాక్టర్ విజయరావు, మాగంటి సాయి సూర్య, దేశప్పు, సాహితీవేత్తలు మాల్యశ్రీ, మండవ సుబ్బారావు, సిరంశెట్టి కాంతారావు, చింతూరి వెంకట్రావు, ఉరిమళ్ళ సునంద తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. అదే సభలో సంస్థ ప్రతిష్టాత్మకంగా అందించే “తాతోలు ప్రమీల సాహిత్య పురస్కారం-2026”ను ప్రముఖ గజల్ కవయిత్రి సోంపాక సీత గారికి అతిథులు చేతుల మీదుగా ప్రదానం చేశారు. అనంతరం ఆమె రచించిన “అయితే మీరే..” నవలను ఆవిష్కరించారు. భోజన విరామం అనంతరం నిర్వహించిన కవిగాయక సమ్మేళనంలో కనకదుర్గ, రాజేష్ ఆధ్వర్యంలో ఎ. వెంకటరమణ, ఈగపాటి రంజాన్, రాజేంద్ర, విష్ణుమూర్తి, కుంజా నాగలక్ష్మి, ఉమాదేవి తదితరులు కవితాలాపన చేశారు. మెలోడీ సింగర్స్ గ్రూప్ తరపున జె.ఆర్. మూర్తి మధుర గానలహరి వినిపించారు. కార్యక్రమం ముగింపులో ఎస్ డబ్ల్యూ ఎఫ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ సాహితీ, మెలోడీ సింగర్స్ సంస్థల ప్రతినిధులు దుర్గాచారిని ఘనంగా సత్కరించారు.

# సమాజ సేవ చేయడం అభినందనీయం.

**వైరా ఏసిపి సారంగపాణి**

**తల్లాడ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో**

**జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం.**



తల్లాడ (తెలంగాణ వాణి): పాత్రికేయ వృత్తి లో సమాజాన్ని జాగృతం చేయడంతో పాటు సమాజ సేవ చేయడం అభినందనీయమని వైరా ఏసిపి సాదుల సారంగపాణి అన్నారు. తల్లాడ బాల భారతి విద్యాలయంలో మంగళవారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అద్దంకి సురేష్ కుటుంబానికి తల్లాడ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ .26వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో వైరా ఏసిపి ఎస్. సారంగపాణి మాట్లాడుతూ నిత్యం సమాజ సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తల అందించడమే కాకుండా తాము కూడా సమాజాభివృద్ధికి పాటుపడాలని ఉద్దేశంతో జర్నలిస్టులు మానవతా దృక్పథంతో తోటి జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు వేతనాలు రాకపోయినా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ సమాజ సేవ చేస్తూ జిల్లాకే తల్లాడ మండలం ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే వైరా డివిజన్ అధ్యక్షుడు సూతకాని ప్రేమచంద్, బాల భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి ముస్తఫా, మునుకూరి అప్పి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు,గొల్లమందల నాగబాబు ,జర్నలిస్టులు షేక్ మహారాజ్ (రోబో) రుద్రాక్ష నరసింహ చారి, గురజాల నారాయణరావు, పున్నం శ్రీనివాసరావు, కిషోర్, ధూపాటి నరేష్ రాజు, షేక్ సైదా, మేడి యాకోబు, తేలూరి చిన్న ఏసు, ప్రసాదు, మేడి బసవయ్య పాల్గొన్నారు.

# మల్లారం గ్రామంలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు.



తల్లాడ (తెలంగాణ వాణి) మండల పరిధిలో మల్లారం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, భూసారం పరిరక్షణ, పంటల దిగుబడి పెంపు, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రైతులు ఒకసారి అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలను సందర్శించి అక్కడి పరిశోధనలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని, రైతు దేశానికి వెన్నుముక్క అని కొనియాడారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తే మంచి దిగుబడులు సాధించడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సాయి , పంచాయతీ సెక్రటరీ సిద్ధిక్ మియా , గ్రామ పార్టీ అధ్యక్షులు దుగ్గిదేవర సీతారామయ్య , కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు , జూ×(ప్రజాపంథా) నాయకులు ధారావతు శ్రీనివాసరావు , ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్య అంజయ్య , బెల్లంకొండ అంజయ్య , దాసరి శీను గ, దాసరి నరసింహారావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కేటీఆర్

- అంతర్రాష్ట్ర దొంగలకు రాష్ట్ర ముఖ్యమంత్రికి లింకు పెడతావా..?:మంత్రి అడ్లూరి
- తీరు మార్చుకోకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు గట్టి బుద్ధి చెప్తారు
- 2014 నుండి 23 వరకు జరిగిన దోపిడీ, దొంగతనాలు, హత్యలకు నాటి సీఎం కేసీఆర్ బాధ్యత వహిస్తాడా..?
- బండి సంజయ్ కి దమ్ముంటే కాళేశ్వరం కేసులో కేసీఆర్ కేటీఆర్ కు సీబీఐ ద్వారా నోటీసులు ఇప్పించాలి
- కరీంనగర్ లో పీఎంజే జువెల్లరీ బాధితులను పరామర్శించిన మంత్రి అడ్లూరి



కరీంనగర్ (తెలంగాణ వాణి ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే నోరు అదు పులో పెట్టుకొని మాట్లాడాలని లేదంటే రాష్ట్రంలోని 33 జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హెచ్చరించారు. కరీంనగర్ లో పీఎంజే జ్యువెల్లరీ షాప్ లో ఆదివారం జరిగిన సంఘటనలో గాయ పడ్డ బాధితులను కరీంనగర్ లోని ప్రైవేటు ఆసుపత్రిలో మంత్రి అడ్లూరి మంగళవారం పరామర్శించారు.అనంతరం కరీంనగర్ లోని రోడ్లు, భవ నాల శాఖ అతిథి గృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ జువెల్లరీ షాప్ లో జరిగిన దొంగతనం కాల్పుల ఘటన దురదృష్టకరమని మంత్రి అడ్లూరి అన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా రెక్కీ నిర్వహించి పక్కా ప్రణా ళిక ప్రకారం దొంగతనం చేసి నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిందని మంత్రి వివరించారు.కరీంనగర్ దొంగ తనం కేసులో నిందితులను పట్టుకోవడానికి 15 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామ ని,నేరస్తులను పట్టుకోవడానికి ఇతర రాష్ట్రాల పోలీసుల సహకారం తీసుకుంటున్నామ ని మంత్రి వివరించారు. బాధితుల పరామర్శ పేరుతో కరీంనగర్ కు వచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నోటికి వచ్చిన విధం గా మాట్లాడారని మంత్రి మండిపడ్డారు. అంతర్రాష్ట్ర దొంగలను రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ముఖ్యమంత్రి తో పరిచయం ఉందని కేటీఆర్ మాట్లాడడం విడ్డూరం గా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.2014 నుండి 2023 వరకు అధికారంలో ఉన్న టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమ యంలో జరిగిన దోపిడీలు, దొంగతనాలు,హత్యలకు ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తాడా అని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు.

అధికారంలో ఉన్న సమయం లో కేటీఆర్ అక్రమంగా సంపాదించుకొని జన్వాడాలో ఫామ్ హౌస్ నిర్మాణం చేసుకొని విలాసవంతమైన జీవితం గడుపుతున్న విషయాన్ని తెలంగాణ ప్రజలకు చూపిం చాలని నాటి పీసీసీ అధ్యక్షు లుగా ఉన్న రేవంత్ రెడ్డి డ్రోన్ కెమెరా ద్వారా ఫామ్ హౌస్ చిత్రీకరణ చేస్తే నాటి ప్రభు త్వం రేవంత్ రెడ్డిపై అక్రమ కేసు బనాయించి చెంచల్ గుడా జైలుకి పంపించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు.అక్రమ కేసులో అరెస్టు చేసి జైలుకు పంపిన టీఆర్ఎస్ నాయకులు నేడు అంతర్రాష్ట్ర దొంగలకు ముఖ్య మంత్రికి సంబంధాలు ఉన్నా యని మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జువెల్లరీ దాడి ఘటనలో గాయపడిన వారిని పరామ ర్శించడానికి కాంగ్రెస్ నాయకు లు రాలేదని కేటీఆర్ చేసిన ఆరోపణలో ఎలాంటి వాస్తవం లేదని,సంఘటన జరిగిన రోజు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,వెలిచాల రాజేందర్ రావు తదితరులు పరామర్శించారని మంత్రి గుర్తు చేశారు.బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయం లో మంథనిలో జరిగిన జంట హత్యల ఘటనలో ఇద్దరు న్యాయవాదులు మరణిస్తే నాడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు బాధిత కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు. చనిపోయిన వ్యక్తి మరణ వాంగ్మూలంలో సైతం బీఆర్ ఎస్ నాయకులకు తమ హత్యకు సంబంధం ఉందని చెప్పినప్పటికీ నాడు ప్రభు త్వంలో ఉన్న కేటీఆర్ ఎందుకు పట్టించుకోలేదని మంత్రి అడ్లూరి ప్రశ్నించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో నేరెళ్ల దళితులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగిస్తే ఎందు కు నేటికీ కేటీఆర్ నోరు మెదప లేదని మంత్రి అడ్లూరి అన్నారు.కొండగట్టు బస్సు ప్రమాదంలో 62 మంది మర ణిస్తే బాధితులను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందు కు పరామర్శించలేదని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రశ్నించారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రం లో ఎక్కడ ఎలాంటి సంఘట న జరిగిన ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ నాయకులు,కార్యక ర్తలు సహాయక చర్యలు అందించడంలో ముందుంటు న్నారని మంత్రి తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం మాను కొని కాళేశ్వరం కేసులో సీబీఐ ద్వారా కేసీఆర్ కు నోటీసులు ఇప్పించాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఎన్నికల ఫలితాలపై స్పందిం చిన మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు.సినీ నటుడిగా రాణించి పార్టీ ప్రారంభించిన ఎనిమిది నెలల్లోనే ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఎన్టీ రామారావు కు సైతం ఓటమి తప్పలేదని గుర్తు చేశారు. దేశంలో అత్యంత ప్రమాదకర మైన పార్టీ బీజేపీ అని దళి తులు,బీసీల రిజర్వేషన్లను ఎత్తివేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. కరీంనగర్ జ్యువెల్లరీ నిందితు లను త్వరలోనే పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రతి మూడు నెలలకు ఒకసారి

# జాబ్ మేళా నిర్వహిస్తాం:కలెక్టర్ చిత్రా మిశ్రా

- నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం- హైదరాబాద్ తో పాటు స్థానిక కంపెనీల్లోను ప్రాధాన్యం కల్పిస్తాం
- అధికారుల సమన్వ యంతో మెగా జాబ్ మేళా విజయవంతం



కరీంనగర్ (తెలంగాణ వాణి ప్రతినిధి) కరీంనగర్ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహి స్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.నిరుద్యో గులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాల్లో మూడు నెలలకో సారి జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగం గా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు.జాబ్ మేళా నిర్వహణ తీరుపై అధికారుల ను వివరాలను తెలుసుకు న్నారు.ఎంతమంది యువతీ యువకులు వచ్చారు.ఏ కంపెనీ అవకాశం కల్పించారు అని ఆరా తీశారు.వసతుల కల్పన పై వివరాలు సేకరించా రు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికా రులు అందరూ సమన్వయం తో జాబ్ మేళాను విజయవం తంగా నిర్వహించారని ప్రశంసించారు.రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని జాబ్ మేళాలను ఏర్పాటు చేద్దామని పేర్కొ న్నారు.కరీంనగర్ జిల్లాలో ఉద్యోగులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా మని వారి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పడుతామని జిల్లా తెలిపా రు.ఈ కార్యక్రమంలో పలువు రు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన

### పెద్ద ఎత్తున తరలివచ్చిన నిరుద్యోగ యువత

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అనూహ్య స్పందన లభించింది. కరీంనగర్,రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.జిల్లా కలెక్టర్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారుల సమన్వయంతో జాబ్ మేళాను అత్యంత పకడ్బందీగా నిర్వహించారు. హాజరైన అభ్యర్థులకు ఎలాం టి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కూలర్లు, తాగు నీటి వసతి కల్పించగా, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేపట్టి అభ్యర్థులకు ఉపశమనం కల్పించారు.ఈ జాబ్ మేళా లో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు కరీంనగర్‌కు చెందిన స్థానిక కంపెనీలు కూడా పాల్గొన్నా యి.ఐటీ, నాన్-ఐటీ, హెల్త్‌కేర్, ఆర్గానిక్,డైరీ, అగ్రికల్చర్ తదితర రంగాలకు చెందిన సుమారు 90 కంపెనీలు నియామక ప్రక్రియను నిర్వహించాయి.కరీంనగర్,రాజన్న సిరిసిల్ల జిల్లాల నుంచి దాదాపు 3,000 మంది యువతీ యువకులు హాజరుకాగా,వారిలో 997 మంది వివిధ ఉద్యోగాలకు ప్రాథమికంగా ఎంపికయ్యారు. మరో 478 మందిని వివిధ కంపెనీలు తక్షణమే ఉద్యోగా లకు ఎంపిక చేయగా,త్వరలో వారికి నియామక పత్రాలు అందజేయనున్నారు. అభ్యర్థుల సౌకర్యార్థం మొత్తం 95 స్టాల్స్ ఏర్పాటు చేయడమే కాకుండా,సందేహా లు నివృత్తి చేసేందుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు.అధికారులు,సిబ్బంది సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో మెగా జాబ్ మేళా విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కే. మహేశ్వర్,జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతి రావు,డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్,పరిశ్రమల శాఖ జీఎం సాల్మన్ రాజు,పీడీ మెప్మా స్వరూపరాణి,జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తదితర అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.


# సమాజ సేవ చేయడం అభినందనీయం

- వైరా ఏసిపి సారంగపాణి
- తల్లాడ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

**జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం.**

తల్లాడ (తెలంగాణ వాణి): పాత్రికేయ వృత్తి లో సమాజాన్ని జాగృతం చేయడంతో పాటు సమాజ సేవ చేయడం అభినందనీయమని వైరా ఏసిపి సాదుల సారంగపాణి అన్నారు. తల్లాడ బాల భారతి విద్యాలయంలో మంగళవారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అద్దంకి సురేష్ కుటుంబానికి తల్లాడ మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ .26వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడిపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన సభలో వైరా ఏసిపి ఎస్. సారంగపాణి మాట్లాడుతూ నిత్యం సమాజ సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తల అందించడమే కాకుండా తాము కూడా సమాజాభివృద్ధికి పాటుపడాలని ఉద్దేశంతో జర్నలిస్టులు మానవతా దృక్పథంతో తోటి జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే (టీజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులు వేతనాలు రాకపోయినా వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ సమాజ సేవ చేస్తూ జిల్లాకే తల్లాడ మండలం ప్రెస్ క్లబ్ ఆదర్శంగా నిలిచిందన్నారు.

ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే వైరా డివిజన్ అధ్యక్షుడు సూతకాని ప్రేమచంద్, బాల భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, ఎండి ముస్తఫా, మునుకూరి అప్పి రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోదుగు జయరాజు,గొల్లమందల నాగబాబు ,జర్నలిస్టులు షేక్ మహారాజ్ (రోబో) రుద్రాక్ష నరసింహ చారి, గురజాల నారాయణరావు, పున్నం శ్రీనివాసరావు, కిషోర్, ధూపాటి నరేష్ రాజు, షేక్ సైదా, మేడి యాకోబు, తేలూరి చిన్న ఏసు, ప్రసాదు, మేడి బసవయ్య పాల్గొన్నారు.




Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com